
# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 153 పేజీలు : 08, వెల రూ. 5రూ/ శుక్రవారం -13- జున్ - 2025


## చాపకింద నీరులా కరోనా కేసులు



## కాంగ్రెస్ చెప్పిన 'మార్పు' ఇదేనా?

- గ్రామ పంచాయతీలకు 16 నెలలుగా నిధులు అందడం లేదన్న హరీశ్ రావు
- నిధుల కేటాయింపుల్లో ప్రభుత్వం విఫలమయిందని మండిపాటు
- బీఆర్ఎస్ ప్రభుత్వం క్రమం తప్పకుండా నిధులు విడుదల చేసిందని వ్యాఖ్య
- ప్రభుత్వం మారితే మార్పు వస్తుందన్న కాంగ్రెస్ పార్టీ
- "ఇది మార్పు కాదు,ఏమార్పు" అంటూ ఆయన తన పోస్టులో ఎద్దేవా



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గత కొంతకాలంగా పంచాయతీలకు నిధులు అందడం లేదని, దీంతో క్షేత్రస్థాయిలో తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఆయన ఆరోపించారు.గ్రామ పంచాయతీలకు గత 16 నెలలుగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు విడుదల కావడం లేదని హరీశ్ రావు విమర్శించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ఓ పోస్టు చేశారు. నిధుల కొరత కారణంగా గ్రామ పంచాయతీ ట్రాక్టర్లను నడిపేందుకు కూడా డీజిల్ లేని దుస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ

- మిగతా 2 లో

## విమాన ప్రమాదం నుంచి సేఫ్‌గా బయటపడ్డ మృత్యుంజయుడు




విమాన ప్రమాదం నుంచి ఒకరు బయటపడ్డారు 11ఏ నంబర్ సీటులోని ప్రయాణికుడు బయటపడ్డారు ప్రస్తుతం ఆ వ్యక్తికి ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు

## విమాన ప్రమాదంపై ముఖ్యమంత్రి రేవంత్ దిగ్భ్రాంతి

- ప్రమాదంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్స్ వేదికగా పోస్టు
- ఈ ఘటన కలిచి వేసిందని పేర్కొన్నారు
- బాధితులను మరియు వారి కుటుంబాలను ఆదుకోవడానికి కేంద్ర ప్రభుత్వం త్వరితంగా మరియు సమర్థవంతంగా సహాయక చర్యలు చేపట్టాలని కోరారు



గుజరాత్‌లోని అహ్మదాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఘోర విమాన ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. ఫ్లైట్ టేకాఫ్ అయిన కాసేపటికే కుప్పకూలింది. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు దాదాపు 100 మందికి పైగా మరణించి ఉంటారని అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మృతుల సంఖ్య మరింత పెరిగే ఛాన్సులూ ఉన్నాయని భావిస్తున్నారు. మరోవైపు ఈ ప్రమాదంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ఈ ఘటన కలిచి వేసిందని పేర్కొన్నారు. ప్రమాద సమయంలో విమానంలో 200 మందికి పైగా ప్రయాణికులు ఉన్నారని తెలుస్తోంది. వారంతా ప్రాణాలతో సురక్షితంగా

- మిగతా 2 లో

## 'మాటలకందని ఘోర విషాదం'

- కూలిన ఎయిర్ ఇండియా విమానం
- విమాన ప్రమాదంపై ముర్ము, మోదీ, రాహుల్
- విమాన ప్రమాదంలో 242 మంది ప్రయాణీకులు, 14 మంది మెడికోస్ దుర్మరణం
- విమాన ప్రమాదం నుంచి ఒకరు బయటపడ్డారు
- విమాన ప్రమాదంలో ఎవరూ బతికే అవకాశం లేదన్న అహ్మదాబాద్ పోలీసులు
- ఎవరూ బతికే అవకాశం లేదని అహ్మదాబాద్ సీపీ చెప్పినట్లు ఏపీటీఎన్ ప్రకటన
- ప్రమాద సమయంలో విమానంలో 12 మంది సిబ్బంది సహా మొత్తం 242 మంది ప్రయాణికులు
- కూలిన విమాన ప్రయాణికుల్లో 169 మంది భారతీయులు,53 మంది బ్రిటన్ జాతీయులు
- ప్రయాణికుల్లో ఏడుగురు పోర్చుగీసు వారు, ఒక కెనడియన్
- కూలిన విమానంలో గుజరాత్ మాజీ సీఎం
- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఏపీ నేతలు

అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదం గురించి తెలిసి షాక్ గురైనట్లు పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ప్రమాదంపై తాము అత్యంత అప్రమత్తంగా ఉన్నామన్నారు. వ్యక్తిగతంగా పరిస్థితిని పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. అన్ని విమానయాన, అత్యవసర ప్రతిస్పందన సంస్థలను సమన్వయంతో సహాయక చర్యల్లో పాల్గొనాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు.

కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు



గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఘోర ప్రమాదంతో దేశం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. లండన్ బయల్దేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొద్ది క్షణాలకే కుప్పకూలిన ఘటనపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. వారితోపాటు పలువురు ప్రపంచాధినేతలు కూడా స్పందించారు..అహ్మదాబాద్‌లో జరిగిన విషాదం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని ప్రధాని మోదీ తెలిపారు. "ఈ హృదయ విదారక ఘటన మాటలకందని విషాదం. ఈ విపత్కర సమయంలో బాధిత కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. సహాయక చర్యలపై మంత్రులు, సంబంధిత అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నా" అంటూ ప్రధాని మోదీ పోస్ట్ పెట్టారు.

- మిగతా 2 లో



అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదం గురించి తెలిసి తీవ్రంగా కలత చెందినట్లు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తెలిపారు. "ఇది హృదయ విదారకర ఘటన. దీనిపై మాటలు రావట్లేదు. ఈ క్లిష్ట సమయంలో దేశం బాధితులకు తోడుగా నిలుస్తుంది" అని ముర్ము హామీ ఇచ్చారు.

## సుపరిపాలనలో మొదటి అడుగు
## కీలక హామీ అమలు

- ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీకి అనుగుణంగా సుపరిపాలనలో తొలి అడుగు వేశాం
- 67.27 లక్షల మంది విద్యార్థులకు 'తల్లికి వందనం' పథకం అమలు
- ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నామన్న సీఎం చంద్రబాబు
- గత ప్రభుత్వం కన్నా 24.65 లక్షల మంది విద్యార్థులకు అదనంగా లబ్ధి
- పథకం కోసం రూ.10,091 కోట్లు, పాఠశాలల అభివృద్ధికి రూ.1,346 కోట్లు కేటాయింపు
- ఒకటో తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులను కూడా 'తల్లికి వందనం' పథకం



ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీకి అనుగుణంగా సుపరిపాలనలో తొలి అడుగు వేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. నేటి నుంచి తల్లికి వందనం పథకాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. ఒక కుటుంబంలో ఎంతమంది పిల్లలున్నా అందరికీ 'తల్లికి వందనం' పథకం ఇస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి గురువారంతో ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ హామీని నెరవేరుస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉండవల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో చంద్రబాబు

- మిగతా 2 లో

## కూలిన విమానంలో బ్రిటన్ జాతీయులు

- అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం
- లండన్ వెలుతున్న విమానం కుప్పకూలిన వైనం
- విమానంలో 242 మంది ప్రయాణికులు
- వారిలో 53 మంది బ్రిటన్ జాతీయులుసలిపోవడంపై ర యూకే ప్రధాని కీర్ స్టార్మర్ స్పందన
- ఘటన దృశ్యాలు తీవ్ర ఆవేదన కలిగించాయన్న స్టార్మర్
- పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడి

### దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన బ్రిటన్ ప్రధాని




లండన్ వెళ్లాల్సిన ఎయిర్ ఇండియా విమానం అహ్మదాబాద్ నగరంలో కూలిపోయిన ఘటనపై బ్రిటన్ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దురదృష్టకర సంఘటన గురించి తనకు ఎప్పటికప్పుడు సమాచారం అందుతోందని ఆయన తెలిపారు. ప్రమాదంలో చిక్కుకున్న వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

టేకాఫ్ తీసుకున్న కొన్ని క్షణాలకే ఈ విమానం కుప్పకూలింది. ఇందులో 242 మంది ఉండగా, వారిలో 53 మంది బ్రిటన్ పౌరులే.ఈ ఘటనపై కీర్ స్టార్మర్ 'ఎక్స్' ద్వారా స్పందించారు. "భారతదేశంలోని అహ్మదాబాద్ నగరంలో, లండన్ బయల్దేరిన విమానం కూలిపోయిన దృశ్యాలు హృదయ విదారకంగా ఉన్నాయి. ఆ విమానంలో అనేక మంది బ్రిటిష్ జాతీయులు కూడా ఉన్నారు. అధికారులు పరిస్థితిని ఎప్పటికప్పుడు నాకు వివరిస్తున్నారు. ఈ తీవ్ర మనోవేదన కలిగించే సమయంలో ప్రయాణికులు మరియు వారి కుటుంబ సభ్యులకు నా ప్రార్థనలు అండగా ఉంటాయి" అని తన పోస్ట్‌లో పేర్కొన్నారు.

## కూలిన విమానంలో గుజరాత్ మాజీ సీఎం

- లండన్ లో ఉన్న భార్యను భారత్ తీసుకొచ్చేందుకు విమానం ఎక్కిన విజయ్ రూపానీ!
- అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం
- మాజీ సీఎం విజయ్ రూపానీ పరిస్థితిపై తీవ్ర ఉత్కంఠ!
- ఆయన బిజినెస్ క్లాస్ లో ప్రయాణిస్తున్నట్టు రికార్డుల్లో నమోదు




## మొదలైన బడులు
## 'సన్నబియ్యం'తో మధ్యాహ్న భోజనం

- ప్రభుత్వ బడుల్లో సన్నబియ్యంతో విద్యార్థులకు భోజనం
- హర్షం వ్యక్తం చేస్తున్న విద్యార్థులు
- డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం పేరుతో మెనూ మార్పులు
- గాడి తప్పిన ప్రభుత్వ పాఠశాలల్లోని మధ్యాహ్న భోజన పథకాన్ని కూటమి ప్రభుత్వం సరిదిద్దింది
- పిల్లలకు పౌష్టికాహారం అందించేలా చర్యలు



వైఎస్సార్సీపీ పాలనలో గాడి తప్పిన ప్రభుత్వ పాఠశాలల్లోని మధ్యాహ్న భోజన పథకాన్ని కూటమి ప్రభుత్వం సరిదిద్దింది. పిల్లలకు పౌష్టికాహారం అందించేలా చర్యలు తీసుకుంది. బడులు ప్రారంభించిన రోజు నుంచే నాణ్యమైన ఆహారాన్ని అందించడం మొదలు పెట్టింది. సన్నబియ్యంతో తొలిరోజే వండి విద్యార్థులకు రుచికరమైన ఆహారాన్ని అందించారు నిర్వాహకులు. గతంలో పోల్చితే సన్నబియ్యంతో చేసిన అన్నం బాగుందని అంటున్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలులో గత వైఎస్సార్సీపీ హయాంలో చోటు చేసుకున్న లోటుపాట్లను సరిదిద్దింది కూటమి ప్రభుత్వం. ఈ ఏడాది నుంచి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం పేరుతో మెనూ మార్పులు చేసింది. ఇందులో భాగంగా సన్నబియ్యం

- మిగతా 2 లో

# మొదటిపేజీ తరువాయి

## కాంగ్రెస్ చెప్పిన 'మార్పు' ఇదేనా?




పరిస్థితుల్లో పంచాయతీకార్యదర్శులు ట్రాక్టర్ల తాళాలను ఉన్నతాధికారులకు అప్పగించేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.ప్రభుత్వం మారితే మార్పు వస్తుందని కాంగ్రెస్ పార్టీ చెప్పిందని, అయితే ఇప్పుడు గ్రామాల్లో కనిపిస్తున్న ఈ దుస్థితేనా ఆ మార్పు? అని హరీశ్ రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశించి ప్రశ్నించారు. "ఇది మార్పు కాదు, ఏమార్పు" అంటూ ఆయన తన పోస్టులో ఎద్దేవా చేశారు. గ్రామ స్వరాజ్యానికి నిధుల కేటాయింపులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పంచాయతీలకు క్రమం తప్పకుండా నిధులు విడుదల చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో మాత్రం గ్రామాలకు నిధుల కటకట ఏర్పడిందని హరీశ్ రావు ఆరోపించారు. ఈ నిధుల కొరత వల్ల గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు పూర్తిగా కుంటుపడ్డాయని ఆయన తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వెంటనే గ్రామ పంచాయతీలకు రావాల్సిన నిధులను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## విమాన ప్రమాదంపై ముఖ్యమంత్రి రేవంత్ దిగ్భ్రాంతి




తిరిగి రావాలని ప్రార్థనలు చేయాలని కోరారు. బాధితులను మరియు వారి కుటుంబాలను ఆదుకోవడానికి కేంద్ర ప్రభుత్వం త్వరితంగా మరియు సమర్థవంతంగా సహాయక చర్యలు చేపట్టాలని రేవంత్ రెడ్డి కోరారు. మరోవైపు ఇప్పటికే ఈ ప్రమాదంపై ప్రధాని మోడీ సమీక్షించారు. కేంద్రమంత్రులు అమిత్‌షా, రామ్మోహన్‌కు మోడీ ఫోన్ చేసి విమాన ప్రమాదంపై ఆరా తీశారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని తనకు తెలియజేయాలని ఆదేశించారు.

## విమాన ప్రమాదం నుంచి సేఫ్‌గా బయటపడ్డ మృత్యుంజయుడు



విమాన ప్రమాదం నుంచి ఒకరు మృత్యుంజయులైనట్టు అహ్మదాబాద్ జీఎస్ మాలిక్ తెలిపారు. 11ఏ నంబర్ సీటులోని ప్రయాణికుడు ప్రాణాలతో బయటపడినట్టు చెప్పారు. ప్రస్తుతం ఆ వ్యక్తికి ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నట్టు తెలిపారు. విమాన ఘటనలో మృతుల సంఖ్య ఇప్పుడే ఏమీ చెప్పలేమన్న అహ్మదాబాద్, నివాస ప్రాంతంలో కూలినందువల్ల సంఖ్య ఎక్కువే ఉండే అవకాశముందన్నారు. విమానం కూలిన సమయంలో ఎమర్జెన్సీ ఎగ్జిట్ నుంచి ప్రయాణికుడు బయటికొచ్చినట్టు తెలుస్తోంది.

## అహ్మదాబాద్ విమాన ప్రమాదం తీవ్ర దిగ్భ్రాంతికరం: పవన్ కల్యాణ్

**లండన్ వెళుతున్న విమానం కూలిపోవడం ఊహించలేమని పవన్ కల్యాణ్ వ్యాఖ్య**

**242 మందితో వెళుతున్న విమానం టేకాఫ్ అయ్యాక ప్రమాదం**

**వైద్య కళాశాల వసతి భవనాలపై కూలడం మహా విషాదమన్న పవన్**

**మృతుల కుటుంబాలకు దేశం బాసటగా నిలవాలని పిలుపు**



గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో చోటు చేసుకున్న ఘోర విమాన ప్రమాద ఘటనపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటన అత్యంత విషాదకరమని, ఊహించ లేనిదని ఆయన గురువారం ఓ ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు.వివరాల్లోకి వెళితే, అహ్మదాబాద్ నుంచి 242 మందితో లండన్‌కు బయలుదేరిన విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కుప్పకూలిపోయిందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తన ప్రకటనలో పేర్కొన్నారు. ఈ విమానం సమీపంలోని వైద్య కళాశాల వసతిగృహ భవనాలపై కూలిపోవడం పెను విషాదానికి దారితీసిందని ఆయన తెలిపారు. ఇటువంటి దురదృష్టకర సంఘటన జరగడం తనను తీవ్రంగా కలచివేసిందని పవన్ కల్యాణ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదం తీవ్ర దిగ్భ్రాంతికరం. 242 మందితో లండన్ బయలుదేరిన విమానం... టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కూలిపోవడాన్ని ఊహించలేకున్నాం. వైద్య కళాశాల వసతి భవనాలపై కూలడంతో ఇది ఒక మహా విషాదంగా మిగిలింది" అని పేర్కొన్నారు. ఈ కష్ట సమయంలో ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు యావత్ దేశం అండగా నిలవాల్సిన అవసరం ఉందని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# సుపరిపాలనలో మొదటి అడుగు... కీలక హామీ అమలు

### మొదటిపేజీ తరువాయి



మాట్లాడుతూ, సూపర్ సిక్స్ హామీల్లో ఇది ఒక కీలకమైన పథకమని పేర్కొన్నారు.

**67 లక్షల మంది పిల్లలకు లబ్ధి**

'తల్లికి వందనం' పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 67.27 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుందని, ఇందుకోసం మొత్తం రూ.10,091 కోట్లు ఖర్చు చేస్తున్నామని ముఖ్యమంత్రి వివరించారు. ఈ నిధుల్లో రూ.1,346 కోట్లను పాఠశాలల అభివృద్ధికి వినియోగించనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలోని అమ్మఒడి పథకంతో పోల్చినప్పుడు, తమ ప్రభుత్వం అందిస్తున్న 'తల్లికి వందనం' పథకం ద్వారా ఎక్కువ మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుతుందని చంద్రబాబు స్పష్టం చేశారు."గత ప్రభుత్వం కేవలం 42,61,965 మంది విద్యార్థులకే అమ్మఒడి పథకం అందించింది. మా ప్రభుత్వం 67,27,164 మంది విద్యార్థులకు ఈ పథకాన్ని వర్తింపజేస్తోంది. అంటే, గత ప్రభుత్వం కంటే 24,65,199 మంది విద్యార్థులకు అదనంగా సాయం అందిస్తున్నాం. వారు రూ.5,540 కోట్లు ఇస్తే, మేం రూ.8,745 కోట్లను నేరుగా తల్లుల ఖాతాల్లో జమ చేస్తున్నాం. వారికంటే రూ.3,205 కోట్లు అదనంగా కేటాయిస్తున్నాం" అని ముఖ్యమంత్రి వివరించారు.

**1వ తరగతి నుంచి ఇంటర్ వరకు..!**

ఒకటో తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులను కూడా ఈ పథకం కింద పరిగణనలోకి తీసుకున్నామని, పాఠశాలల్లో అడ్మిషన్ల ప్రక్రియ పూర్తయిన వెంటనే వారికి కూడా నిధులు జమచేస్తామని హామీ ఇచ్చారు. తల్లి లేని పిల్లలకు తండ్రి లేదా సంరక్షకుల ఖాతాల్లో, అనాథ పిల్లల విషయంలో జిల్లా కలెక్టర్ నిర్దేశించిన వారికి నగదు జమ చేస్తామని తెలిపారు. ప్రైవేటు, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో చదివే 76 వేల మంది విద్యార్థులకు కూడా ఈ పథకాన్ని వర్తింపజేస్తున్నట్లు సీఎం పేర్కొన్నారు. పారదర్శకత కోసం లబ్ధిదారుల జాబితాను గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రదర్శిస్తామని, సాంకేతిక కారణాలతో ఎవరికైనా సమస్య తలెత్తితే ఈ నెల 26 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని, 30న తుది జాబితా ప్రకటిస్తామని ఆయన తెలిపారు.ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్న వారిలో బలహీన వర్గాలకే పెద్దపీట వేశామని, జనాభా సమతుల్యతలో ఇది ఒక ముందడుగు అని సీఎం అభిప్రాయపడ్డారు. అభివృద్ధి, సంక్షేమం ఎన్డీఏ ప్రభుత్వానికి రెండు కళ్లలాంటివని, సంపద సృష్టించి, ఆదాయాన్ని పెంచి, దాన్ని అభివృద్ధికి, సంక్షేమానికి ఖర్చు చేస్తామని చెప్పిన మాటను నిలబెట్టుకున్నామని చంద్రబాబు అన్నారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని బాగుచేస్తామని, కష్టాలు వచ్చినప్పుడు వెనుకడుగు వేసే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. ఇతర సంక్షేమ పథకాల అమలుపైనా ఆయన ప్రస్తావించారు.

# మొదలైన బడులు - 'సన్నబియ్యం'తో మధ్యాహ్న భోజనం




### మొదటిపేజీ తరువాయి

అందించేలా చర్యలు తీసుకుంది. పౌరసరఫరాలశాఖ గోదాముల నుంచి రాష్ట్రంలో అన్ని పాఠశాలలకు ఇవి చేరాయి. ఈనెల 11కే బడులల్లో సన్నబియ్యం ఉండేలా చూసుకున్నారు. ఇవాళ స్కూల్స్ ప్రారంభం కావడంతో విద్యార్థులకు సన్నబియ్యంతో వండిన భోజనాన్ని అందించారు.మెనూని తూచా తప్పకుండా పాటిస్తున్నామని మధ్యాహ్న భోజన కార్మికులు పేర్కొన్నారు. గతంలో రేషన్ బియ్యం ద్వారా వంట చేసేవాళ్లమని చెప్పారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత మంత్రి నారా లోకేశ్ చొరవతో సన్నబియ్యం రావడం సంతోషమన్నారు. ఈ బియ్యంతో వంట చేయడం సులభమని తెలిపారు. అంతేకాక అన్నం పొడి పొడిగా ఉండటం మూలంగా పిల్లలు బాగా తింటున్నట్లు వంట వారు చెప్పారు."గతంలో బియ్యం ముతకగా ఉండటంతో అన్నం ముద్దలా ఉండేది. వాటితో వండిన అన్నం తినలేక బయట పడేసేవాళ్లం. ఇప్పుడు సన్నబియ్యంతో చేసిన అన్నాన్ని అందిస్తున్నారు. భోజనం రుచికరంగా ఉంది. ఇక మేము ఇంటికి వెళ్లి తినాల్సిన పనిలేదు."కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సన్నబియ్యంతో కూడిన అన్నం పెట్టడం గొప్ప విషయమని కితాబిస్తున్నారు. పిల్లలు కూడా సంతోషంగా భోజనం చేస్తున్నట్లు చెప్పారు. ఒకప్పుడు పాఠశాలలు ప్రారంభమైన వారం రోజులకు విద్యార్థులకు కిట్లు, పుస్తకాలు వచ్చేవని చెప్పారు. కానీ ఇప్పుడు తొలి రోజే అన్నీ బడులకు చేరుకోవడం గొప్ప విషయమని ఉపాధ్యాయులు తెలిపారు.వైఎస్సార్సీపీ హయాంలో పాఠశాలలు వసతి గృహాలకు, గోదాముల్లో ఎక్కువరోజులు నిల్వ ఉన్న బియ్యం సరఫరా చేశారు. బియ్యం ముతకగా ఉండటంతో అన్నం ముద్దలా ఉండేది. వాటితో వండిన అన్నం తినలేక విద్యార్థులు బయట పారబోసేవారు. బడి పిల్లల్లో చాలామందికి ఇళ్లకు వెళ్లేవారు. దీంతో మధ్యాహ్న భోజనం అమలు చేసినా పెద్దగా ప్రయోజనం ఉండేది కాదు.ప్రస్తుతం పౌరసరఫరాల గోదాం నుంచే పాఠశాలలకు క్యూఆర్ కోడ్ కలిగిన సన్నబియ్యం బస్తాలు సరఫరా చేశారు. 25 కిలోల చొప్పున పోర్టిఫైడ్ బియ్యం సంచులు ప్రత్యేక ఆకర్షణంగా తయారు చేసి చేరవేశారు. దీనివల్ల నాణ్యత కలిగిన బియ్యం పాఠశాలలకు వచ్చి చేరాయి. గతంలో కొద్ది మందే పాఠశాలల్లో ఆహారం తీసుకుంటుండగా, ఇప్పుడు మరింత మంది పెరుగుతారని తోటి విద్యార్థులు చెప్పారు.

# కూలిన విమానంలో గుజరాత్ మాజీ సీఎం

### మొదటిపేజీ తరువాయి



గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియాకు చెందిన బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానం (ఏఐ171) టేకాఫ్ అయిన కొద్ది నిమిషాలకే కుప్పకూలిన ఘటన తీవ్ర విషాదం కలిగించింది. ఈ దుర్ఘటనలో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ కూడా ప్రయాణిస్తున్నట్లు మీడియా పరంగా నిర్ధారణ అయింది. అయితే, ఈ విషయంపై అధికారిక ప్రకటన ఇంకా వెలువడలేదు.సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి బయలుదేరిన ఈ విమానం, సమీపంలోని మేఘాని ప్రాంతంలో కూలిపోయినట్లు అధికారులు తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే విమానం నుంచి దట్టమైన నల్లటి పొగలు ఆకాశాన్ని కమ్మేశాయి. సుదూర ప్రయాణానికి సరిపడా ఇంధనం నిండుగా ఉండటంతో, విమానం నేలకూలిన వెంటనే భారీగా మంటలు చెలరేగాయని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఈ మంటల కారణంగా సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం ఎదురవుతోంది.గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ లండన్ లో ఉన్న భార్యను భారత్ తీసుకువచ్చేందుకు ఈ విమానంలోనే లండన్‌కు పయనమయ్యారు. చెక్-ఇన్ పత్రాల ప్రకారం, ఆయన బిజినెస్ క్లాస్‌లో (సీటు నంబర్ 2డి) ప్రయాణించేందుకు మధ్యాహ్నం 12:10 గంటలకు జోన్ 1 నుంచి బోర్డింగ్ పూర్తి చేసుకున్నట్లు తెలుస్తోంది. ఆయన టికెట్ బుకింగ్ రిఫరెన్స్ 6ఎఫ్‌కే2ఎం2 కాగా, ఇ-టికెట్ నంబర్ 0982865207073గా నమోదై ఉంది. విమాన ప్రమాద తీవ్రత కారణంగా, ఇందులోని వారు ప్రాణాలతో బయటపడే అవకాశాలు అత్యంత స్వల్పం అని నిపుణులు చెబుతున్నారు.డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) వెల్లడించిన ప్రాథమిక వివరాల ప్రకారం, ప్రమాద సమయంలో విమానంలో 230 మంది ప్రయాణికులు, ఇద్దరు పైలట్లు (కెప్టెన్ సుమీత్ సబర్వాల్, ఫస్ట్ ఆఫీసర్ క్లైవ్ కుందర్), 10 మంది క్యాబిన్ సిబ్బంది సహా మొత్తం 242 మంది ఉన్నారు. ప్రమాద వార్త అందిన వెంటనే అగ్నిమాపక దళాలు, అంబులెన్సులు, పోలీసులు, జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం (ఎన్డీఆర్ఎఫ్) బృందాలు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నాయి. గాంధీనగర్ నుంచి మూడు, వడోదర నుంచి మరో మూడు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యల్లో పాలుపంచుకుంటున్నాయి.ం

# 'మాటలకందని ఘోర విషాదం'

### మొదటిపేజీ తరువాయి

**'కాంగ్రెస్ కార్యకర్తలు ముందుండాలి'**





"విమాన ప్రమాదం వార్త వినగానే హృదయం ముక్కలైంది. బాధిత కుటుంబాల ఆవేదన వర్ణణాతీతం. ఈ క్లిష్ట సమయంలో ప్రతి క్షణం, ప్రతి క్షణం విలువైనదే. సహాయకచర్యలు వేగంగా జరగాలి. క్షేత్రస్థాయిలో ఎలాంటి సాయం చేయడానికైనా కాంగ్రెస్ కార్యకర్తలు ముందుండాలి" అని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పిలుపునిచ్చారు.ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా, గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర భాయ్ పటేల్‌తో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు చేశారు. విమాన ప్రమాదంలో అనేక మంది మృతిచెందారనే వార్త తనను తీవ్ర ఆవేదనకు గురిచేసిందని కేంద్ర వైద్యశాఖ మంత్రి, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా పేర్కొన్నారు. క్షతగాత్రులకు అందుతున్న సేవల గురించి గుజరాత్ వైద్యశాఖ మంత్రిని అడిగి తెలుసుకున్నానని ఎక్స్‌లో పోస్టు చేశారు. సహాయక చర్యల్లో పాల్గొనాలని బీజేపీ కార్యకర్తలను కోరారు.విమాన ప్రమాద ఘటన తనను తీవ్రంగా కలిచివేసిందని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఎక్స్‌లో పోస్టు చేశారు. ఈ విషాద సమయంలో బాధిత కుటుంబాలకు ఆ దేవుడు ధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు. విమాన ప్రమాద గురించి తెలుసుకొని షాక్‌కు గురయ్యానని విదేశాంగ మంత్రి జైశంకర్ తెలిపారు.

**ప్రపంచ దేశాలు దిగ్భ్రాంతి**

మరోవైపు, అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై ప్రపంచ దేశాలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశాయి. విమాన ప్రమాదంపై జర్మనీ విదేశాంగ మంత్రి జోహన్ వాడేఫుల్ విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాల కోసం ప్రార్థిస్తున్నట్టు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై భారత్‌లోని చైనా రాయబారి జు ఫీహాంగ్ విచారం వ్యక్తం చేశారు. ప్రయాణికుల కుటంబాలకు సంఘీభావం ప్రకటించారు. విమాన ఘటనపై ఫ్రాన్స్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఈ క్లిష్ట సమయంలో బాధిత కుటుంబాలకు సంఘీభావం తెలిపుతున్నట్టు భారతదేశంలోని ఫ్రెంచ్ రాయబారి థియరీ మాథౌ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. బాధిత కుటుంబాలకు,సన్నిహితులకు భారత్‌లోని రష్యా రాయబారి డెనిస్ అలిపోవ్ సానుభూతి తెలిపారు. ఈ విషాదకర ఘటన కలచివేసిందని పేర్కొన్నారు.గుజరాత్‌లోని అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టు సమీపంలో ఎయిర్?ఇండియా విమానం కూలిపోయింది. విమానం ప్రమాదానికి గురైన సమయంలో ఇద్దరు పైలట్లు, 10 మంది క్యాబిన్ సిబ్బందితో సహా 242 మంది ఉన్నారు. ఈ మేరకు అధికారులు వెల్లడించారు. విమాన పైలెట్ కెప్టెన్ సుమీత్ సభర్వాల్?కు 8200 గంటల పాటు విమానం నడిపిన అనుభవం ఉన్నట్లు తెలిపారు. ఎయిర్?ఇండియా %దీ%787 విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ఘటన జరిగింది.అహ్మదాబాద్‌లోని మేఘనినగర్ ప్రాంతానికి సమీపంలోని ధార్పూర్ వద్ద ప్రమాదం జరిగింది. ఘటన అనంతరం విమానం నుంచి భారీ పొగలు రావడంతో అటు ఎయిర్?ఇండియా, ఇటు ఎయిర్?పోర్టు అధికారులు అప్రమత్తమయ్యారు. ప్రమాదానికి గల కారణాన్ని అధికారులు ఇంకా నిర్ధారించలేదు. ఎన్‌డీఆర్ఎఫ్, బీఎస్ఎఫ్ బృందాలు సంఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలను చేపట్టాయి.ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్(ఏటీసీ) అధికారులు చెప్పిన వివరాల ప్రకారం, అహ్మదాబాద్ నుంచి మధ్యాహ్నం 1.39 గంటలకు రన్‌వే 23 నుంచి బయలు దేరింది. కొద్ది సేపటి తర్వాత విమానం ఏటీసీకి అందుబాటులోకి రాలేదు. విమానం నుంచి ఎటువంటి స్పందన రాలేదు. ఎయిర్?పోర్టు సమీపంలోనే విమానం కూలిపోయినట్లు అధికారులు గుర్తించారు.

**పటేల్ విమానాశ్రయం మూసివేత**

విమానం ప్రమాదంపై సర్దాల్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయ వర్గాలు స్పందించాయి. అహ్మదాబాద్ నుంచి లండన్, గాట్విక్?కు బయలుదేరిన విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే విమానాశ్రయం సమీపంలో ప్రమాద గురైనట్లు వెల్లడించింది. ప్రమాదం నేపథ్యంలో పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని మూసివేసినట్లు చెప్పింది. తదుపరి నోటీసు వచ్చేవరకు అన్ని విమాన కార్యకలాపాలు తాత్కాలికంగా నిలిపివేసినట్లు వెల్లడించింది.

**సీఎంతో మాట్లాడిన అమిత్ షా**

ఈ ప్రమాదంపై గుజరాత్? ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌తో కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడారు. ఘటన తర్వాత అహ్మదాబాద్ చుట్టుపక్కల ఉన్న అన్ని ఆసుపత్రులను అప్రమత్తం చేశారు.

# యోగా గురించి ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి

**ఈనెల 21న జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ప్రజలందరూ పాల్గొనాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్**

**నగరంలోని 65వ వార్డు సచివాలయం పరిధిలో యోగాంధ్ర ర్యాలీలో పాల్గొని ఇంటింటికి వెళ్లి**

**యోగా గురించి అవగాహన కల్పించిన జిల్లా కలెక్టర్**




అనంతపురం, : యోగా గురించి ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు. సోమవారం అనంతపురం నగరంలోని 65వ వార్డు సచివాలయం పరిధిలో నిర్వహించిన యోగాంధ్ర ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి యోగా గురించి జిల్లా కలెక్టర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 21న జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ప్రజలందరూ పాల్గొనాలని సూచించారు. ప్రతి ఒక్కరూ యోగా చేయాలన్నారు. యోగా చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, యోగాంధ్ర కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నారు. జిల్లాలోని ప్రతి గ్రామస్థాయిలో, వార్డు స్థాయిలో, హాబిటేషన్ల స్థాయిలో, అన్ని నివాస ప్రాంతాలలో ర్యాలీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రతి సచివాలయ స్థాయిలో సచివాలయ ఉద్యోగులు ఆ సచివాలయం పరిధిలో ఇంటింటికి వెళ్లి ప్రజలకు యోగా గురించి అవగాహన కల్పించేందుకు ఈ ర్యాలీలను నిర్వహించడం జరిగిందని, ప్రతి ఒక్కరూ యోగాని ప్రాక్టీస్ చేయాలని వారికి తెలియజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, డిప్యూటీ కమిషనర్ డా.పావని, ఎస్ఈ చంద్రశేఖర్, తహసీల్దార్ హరికుమార్, స్థానిక కార్పొరేటర్లు చంద్రమోహన్ రెడ్డి, శేఖర్ బాబు, ఫుడ్ కంట్రోల్ అధికారి, ఆయుష్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి రెండు రోజుల పర్యటన.

**మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హిందూ టైగర్ హరీష్ బాబు.**





ధర్మవరం రూరల్ : రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్య కుమార్ యాదవ్ అనంతపురం ,ధర్మవరం నియోజకవర్గము లలో ఈనెల 10వ 11వ తేదీలలో రెండు రోజులపాటు పర్యటిస్తారని నియోజకవర్గ మంత్రి ఇన్చార్జ్ హిందూ టైగర్ హరీష్ బాబు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ....... జూన్ 10 మంగళవారం ఉదయం 10:30 నిమిషాలకు తాడిమర్రి మండల కేంద్రంలోని నూతనంగా నిర్మించిన తహశీల్దార్ కార్యాలయాన్ని ప్రారంభించుట,ఉదయం 11:30 నిమిషాలకు తాడిమర్రి మండల కేంద్రంలోని నూతనంగా నిర్మించిన పబ్లిక్ హెల్త్ యూనిట్ బ్లాక్ ప్రారంభించుట, మధ్యాహ్నం 12:30 నిమిషాలకు అనంతపురం యెర్రా ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటుచేసిన ఏబీవీపీ అభయస వర్గం సమావేశంలో పాల్గొంటారని తెలిపారు. రెండవ రోజు: జూన్ 11 బుధవారం ఉదయం 6:30 నిమిషాలకు ధర్మవరం కాలేజ్ గ్రౌండ్ లో యోగా కార్యక్రమంలో పాల్గొనుట,ఉదయం 11:30 నిమిషాలకు గొట్లూరు గ్రామంలో వేరుశనగ విత్తనాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనుట, మధ్యాహ్నం 1:00 గంటకు ఎన్డీఏ కార్యాలయంలో అందుబాటులో ఉంటారు అని తెలిపారు. కావున మంత్రి పర్యటనలో ప్రజలు ఎన్డీఏ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వారు తెలిపారు.

# పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వ భూములను గుర్తించండి.

**శ్మశాన వాటికకు తప్పనిసరిగా స్థలాలు సేకరించండి.**

**మండల తహసిల్దార్లకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆదేశం.**

**పుట్టపర్తిలో రెవిన్యూ సబ్ డివిజన్ కార్యాలయంలో**

**ఆర్డీఓ ప్రత్యేక ఛాంబర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**



పుట్టపర్తి : పుట్టపర్తి నియోజకవర్గం లోని ఆయా మండలాల్లో పరిశ్రమల ఏర్పాటు కోసం ప్రభుత్వ భూములను సత్వర్యమే గుర్తించాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆయా మండల తహసిల్దార్లకు సూచించారు. పుట్టపర్తి లోని రెవెన్యూ సబ్ డివిజన్ కార్యాలయంలో ఆర్డీఓ కు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఛాంబర్ ను సోమవారం ఆర్డీఓ సువర్ణ తో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రారంభించారు. ఆర్డీవో ప్రత్యేక ఛాంబర్ లో నియోజకవర్గానికి చెందిన ఆయా మండలాల తహసిల్దార్లతో ఆర్డిఓ సువర్ణ అధ్యక్షతన ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి రెవిన్యూ సమస్యలపై ప్రత్యేకంగా చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పుట్టపర్తి నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించాలని ఎమ్మెల్యే సూచించారు.అంతేకాకుండా అత్యంత ప్రధానంగా స్మశాన వాటికలకు స్థలాలు వెంటనే గుర్తించాలని సూచించారు. రెవిన్యూ పరంగా ప్రజల నుంచి అనేక పిర్యాదులు వస్తున్నాయని వాటికి స్థానికంగా ఆయా మండలాల పరిధిలో తహశీల్దార్లు ,రెవిన్యూ అధికారులు సమన్వయంతో పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం అధికారులు ఎంతో జవాబుదారితనంతో పనిచేయాలన్నారు. ఒక మండల మేజిస్ట్రేట్ గా తహశీల్దార్లు ప్రజలకు న్యాయ నిర్ణేతలుగా పనిచేయాల్సి ఉంటుందనీ , ప్రజలను కార్యాలయం చుట్టూ తిప్పుకోవద్దని హెచ్చరించారు. మనమంతా ప్రజలకు జవాబుదారిగా పనిచేయాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఆర్డీవో సువర్ణ మాట్లాడుతూ పుట్టపర్తి నియోజకవర్గంలో ప్రజలకు రెవిన్యూ పరంగా ఎలాంటి వివాదాలకు తావులేకుండా పనిచేయాల్సిన బాధ్యత ఆయా మండల తహసిల్దార్ లపై ఉందని సూచించారు. అందరం కలిసికట్టుగా ప్రజల కోసం పనిచేద్దామని ఆర్డిఓ పిలుపునిచ్చారు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలతో పాటు అభివృద్ధి పనులను ముందు తీసుకెళ్లే బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గానికి చెందిన 6 మండలాల తహసీల్దారులు అనంత ఆచారి ,రామ్నాథ్ రెడ్డి రంగనాయకులు, షాబుద్దీన్ , రామాంజనేయులు, కళ్యాణ్ తో పాటు పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ క్రాంతికుమార్ రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు

# యోగాతోనే మనిషికి ఆరోగ్యం

## ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి




పుట్టపర్తి : యోగాతోనే మనిషి జీవితానికి ఎంతో ఆరోగ్యకరమని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి మున్సిపాలిటీలోని సత్యమ్మ ఆలయం ప్రక్కన ఉన్న ఆడిటోరియంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన యోగాంధ్ర దినోత్సవ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు నిర్వహించిన యోగేంద్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. యోగా వల్ల ప్రతి మనిషికి ఎంతో ప్రశాంతత లభిస్తుందని పేర్కొన్నారు. యోగా చేయడం వల్ల మనిషి ప్రశాంతంగా ఉండడమే కాకుండా ఎంతో ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం యోగాను దేశవ్యాప్తంగా నిర్వహిస్తోందని ఆ దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం యోగాంధ్రగా సుమారు నెలరోజులపాటు ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేటి పరిస్థితుల్లో ప్రతి మనిషి ఆయా రంగాల్లో ఎన్నో ఒత్తిళ్లకు గురై మానసిక ప్రశాంతతను కోల్పోతున్నారని ఇలాంటి తరుణంలో యోగా ఒక్కటే పరిష్కార మార్గమన్నారు ప్రతి ఒక్కరు యోగాన్ని అలవర్చుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సూచించారు. అనంతరం కొంతమంది చిన్నారులు యోగ పై అవగాహన కార్యక్రమాన్ని నాటిక ద్వారా ప్రదర్శించారు. చిన్నారులు ప్రదర్శించిన యోగ ఆసనాలు ఎంతో అద్భుతంగా ఉన్నాయని ఎమ్మెల్యే ప్రశంసించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ , సోషియల్ వెల్ఫేర్ డిడి శివ రంగ ప్రసాద్ ,యోగ మాస్టర్ నారాయణరెడ్డి కృష్ణ ధనుంజయ ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

# అనంత మెడికల్ కళాశాలలో యోగాంధ్ర

**యోగాతోనే ఒత్తిడికి ఉపశమనం**

**మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్**

**ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు**

**యోగాంధ్ర నోడల్ ఆఫీసర్ జిల్లా వైద్య శాఖ**

**అధికారి డాక్టర్ ఇ.బి.దేవి**



అనంతపురం : భారతదేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ పిలుపుమేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నెల రోజులపాటు మే 21 నుంచి జూన్ 21 వరకు యోగాంధ్ర కార్యక్రమం ను జిల్లా గౌరవ కలెక్టర్ అండ్ మేజిస్ట్రేట్ డాక్టర్ వి వినోద్ కుమార్ పర్యవేక్షణలో మెడికల్ కళాశాల ఆడిటోరియం ఆవరణంలో ఘనంగా జరిగింది. మెడికల్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కళాశాల, ప్రభుత్వ సర్వజన వైద్యశాల, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, వివేకానంద యోగ కేంద్ర, జిల్లా ఆయుష్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రఖ్యాత యోగ గురువులు ఎర్రంశెట్టి ఆంజనేయులు, డాక్టర్ రిచా రెడ్డి ల ఆధ్వర్యంలో యోగ ప్రోటోకాల్ ఆసనాలను, ప్రాణాయామాలను వైద్య విద్యార్థులతో, డాక్టర్లతో, వివేకానంద యోగ కేంద్ర సభ్యులతో వేయించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు మాట్లాడుతూ యోగ ఒత్తిడి ఉపసమనమునకు ఉపయోగపడుతుందని, భారతదేశ వారసత్వ సంపద యోగా అని గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి పిలుపు మేరకు ప్రపంచంలోని 175 దేశాలు అత్యంత ఘనంగా ఈ నెల 21వ తారీఖున అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకోబోతుందని, దీనికి ముందస్తుగా మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు యోగేంద్ర కార్యక్రమం ద్వారా విస్తృతమైన అవగాహనను ప్రజలందరికీ, పల్లె గ్రామాలకు కూడా విస్తరించి యోగతో ఆరోగ్యాన్ని కాపాడుకునేలా చేస్తున్నారని తెలిపారు. జిల్లా వైద్య శాఖ అధికారి యోగాంధ్ర నోడల్ ఆఫీసర్ డాక్టర్ ఈ బి దేవి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ వి వినోద్ కుమార్ గారి ఆదేశాల మేరకు ప్రతిరోజు ఒక్కో శాఖ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అనంతనగరంలోని ప్రజలందరికీ అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని మెడికల్ కళాశాలలో వైద్య విద్యార్థులకు దీనిపైన అవగాహన కల్పించాలని ఉద్దేశంతో ఈరోజు ఈ కార్యక్రమాన్ని మెడికల్ కళాశాల ప్రభుత్వ సర్వజన వైద్యశాల సిబ్బంది ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. హౌస్ సర్జన్ డాక్టర్ యశ్వంతి రాయల్ ప్రదర్శించిన యోగ అభినయాలు అందరిని మంత్రముగ్దులను చేశాయి. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు, జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ బి దేవి, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ మల్లికార్జున రెడ్డి, సహాయ ఆర్ ఎం ఓ లు డాక్టర్ పద్మజ, డాక్టర్ హేమలత, సీనియర్ ప్రొఫెసర్లు డాక్టర్ ఆత్మరామ్, డాక్టర్ కె ఎల్ సుబ్రహ్మణ్యం, డాక్టర్ మనోరంజన్ రెడ్డి, డాక్టర్ ఉమామహేశ్వరరావు, వివేకానంద యోగ కేంద్ర అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, ఆయుష్ డాక్టర్ లాల్య నాయక్, మెడికల్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఆదిరెడ్డి పరదేశి నాయుడు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది యుగంధర్,త్యాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# చదువుతో పాటు విద్యార్థులకు క్రమశిక్షణ అవసరం

**అమ్మాయిలు అబ్బాయిలకు ధీటుగా చదువుకోవాలి**

**విద్యార్థులు సెల్ ఫోన్ లకు దూరంగా ఉండాలి**

**షైనింగ్ స్టార్స్ - 2025**

**కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత**

**ప్రభుత్వ ప్రోత్సాహాన్ని అందిపుచ్చుకోండి..**

**జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్**







అనంతపురం : విద్యార్థులకు చదువుతో పాటు క్రమ శిక్షణ ఎంతో అవసరమని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురం నగరంలోని జిఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన షైనింగ్ స్టార్స్ - 2025 కార్యక్రమంలో ఆమె జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ తో కలిసి పాల్గొన్నారు. విద్యార్థినీ విద్యార్థులకు మెడల్, సర్టిఫికెట్, 20 వేల రూపాయల చొప్పున చెక్కులను అందజేశారు. షైనింగ్ స్టార్స్ కింద 184 మంది 10వ తరగతి విద్యార్థులకు, 35 మంది ఇంటర్ విద్యార్థినీ విద్యార్థులకు ఒక్కొక్కరికి ఒక మెడల్, సర్టిఫికెట్, 20 వేల రూపాయల చొప్పున చెక్ లను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే అందజేసి వారిని సన్మానించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులతో జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే గ్రూప్ ఫోటో దిగారు. తదనంతరం విద్యార్థులతో కలిసి జిల్లా కలెక్టర్ భోజనం చేశారు. ఈ సందర్భంగా రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ షైనింగ్ స్టార్స్ కార్యక్రమం ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారని, ఇందుకు ధన్యవాదాలు తెలిపారు. ఇంతకుముందు ఎప్పుడూ లేనివిధంగా పదవ తరగతి, ఇంటర్ లో మంచి మార్కులు వచ్చిన వారిని గుర్తించి షైనింగ్ స్టార్స్ కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. కొంతమంది పిల్లలు తమ తండ్రులు చనిపోయినా తమ మేనమామ, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో చదువుకుంటున్నామని తెలపడం పట్ల చాలా బాధ కలుగుతోందని, తమ పిల్లలు కూడా వాళ్ల నాన్న చనిపోయినా కూడా అత్తమామల వల్ల డాక్టర్లు, ఇంజనీర్లు అయ్యారని, తండ్రి చనిపోతే చదవడం చాలా కష్టమన్నారు. విద్యార్థులు వెనుకడుగు వేయకుండా బాగా చదువుకుని పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. విద్యార్థులు ఎవరూ సెల్ ఫోన్ లను వాడరాదని, అమ్మాయిలు అబ్బాయిలకు ధీటుగా చదువుకొని ముందుకు పోవాలన్నారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరిస్తామన్నారు.మరోవైపు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటికే ఇంటర్మీడియట్ కళాశాలలు ఈనెల 2వ తేదీ మొదలు కాగా, పాఠశాలలు ఈనెల 12వ తేదీన మొదలవుతున్న ముందు షైనింగ్ స్టార్స్ కింద ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు అందరినీ కూడా అధికారికంగా జిల్లా స్థాయిలో ఒక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి సన్మానించడం జరుగుతోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచన ప్రకారం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు జిల్లాలో ఉన్న ఇతర పిల్లలకు స్ఫూర్తిదాయకంగా ఉండాలన్నారు. ఇతర విద్యార్థులలో కూడా చదువు పట్ల ఆసక్తిని పెంచాలన్నారు. జిల్లాలో చాలామంది పిల్లలు పెద్దపెద్ద సాధనలు చేశారని, స్టేట్ టాపర్స్ ఉన్నారని, ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో జరిగే పరీక్షలలో కూడా జిల్లా నుంచి 4, 5వ ర్యాంకులను తీసుకురావడం జరిగిందని, ఇందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం ఇస్తున్న పథకాలను ఉపయోగించుకున్నారని, తల్లిదండ్రులు లేకుండా ఎన్నో కష్టాలు ఎదుర్కొని సాధనలో చేయాలని పలువురు దృక్పథంతో విద్యార్థులు ఉన్నారని, పరీక్షలలో మంచి మార్కులను తెచ్చుకొని షైనింగ్ స్టార్స్ గా నిలిచారన్నారు. ఇంతవరకు చేసిన దానికి ఈరోజు సన్మానిస్తుంటే, రాబోయే రోజుల్లో మీరు ఏం చేస్తారు అనేది కూడా ముఖ్యమని, విద్యార్థులు అంతా వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు చెప్పారని, తల్లిదండ్రులు

# షైనింగ్ స్టార్స్ స్ఫూర్తిదాయకంగా నిలవాలి

**విద్యార్థులలో చదువు పట్ల ఆసక్తిని పెంచాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్**

**అమ్మాయిలు అబ్బాయిలకు ధీటుగా చదువుకోవాలి**

**విద్యార్థులు ఎవరూ సెల్ ఫోన్ లను వాడరాదు**

**రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత**





అనంతపురం, : నగరంలోని జిఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన షైనింగ్ స్టార్స్ - 2025 కార్యక్రమంలో పాల్గొని విద్యార్థినీ విద్యార్థులకు మెడల్, సర్టిఫికెట్, 20 వేల రూపాయల చొప్పున చెక్కులను అందజేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, తదితరులు.. తమతో పాటు చదువుతున్న ఇతర విద్యార్థులకు కూడా షైనింగ్ స్టార్స్ స్ఫూర్తిదాయకంగా నిలవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పిలుపునిచ్చారు. అనంతపురం నగరంలోని 3వ రోడ్డులో ఉన్న జిఆర్ ఫంక్షన్ హాల్ (గార్డెన్స్) లో



విద్యాశాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన షైనింగ్ స్టార్స్ - 2025 కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటికే ఇంటర్మీడియట్ కళాశాలలు ఈనెల 2వ తేదీ మొదలు కాగా, పాఠశాలలు ఈనెల 12వ తేదీన మొదలవుతున్న ముందు షైనింగ్ స్టార్స్ కింద ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు అందరినీ కూడా అధికారికంగా జిల్లా స్థాయిలో ఒక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి సన్మానించడం జరుగుతోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచన ప్రకారం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు జిల్లాలో ఉన్న ఇతర పిల్లలకు స్ఫూర్తిదాయకంగా ఉండాలన్నారు. ఇతర విద్యార్థులలో కూడా చదువు పట్ల ఆసక్తిని పెంచాలన్నారు. జిల్లాలో చాలామంది పిల్లలు పెద్దపెద్ద సాధనలు చేశారని, స్టేట్ టాపర్స్ ఉన్నారని, ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో జరిగే పరీక్షలలో కూడా జిల్లా నుంచి 4, 5వ ర్యాంకులను తీసుకురావడం జరిగిందని, ఇందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం ఇస్తున్న పథకాలను ఉపయోగించుకున్నారని, తల్లిదండ్రులు లేకుండా ఎన్నో కష్టాలు ఎదుర్కొని సాధనలో చేయాలని పలువురు దృక్పథంతో విద్యార్థులు ఉన్నారని, పరీక్షలలో మంచి మార్కులను తెచ్చుకొని షైనింగ్ స్టార్స్ గా నిలిచారన్నారు. ఇంతవరకు చేసిన దానికి ఈరోజు సన్మానిస్తుంటే, రాబోయే రోజుల్లో మీరు ఏం చేస్తారు అనేది కూడా ముఖ్యమని, విద్యార్థులు అంతా వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు చెప్పారని, తల్లిదండ్రులు కూడా మీ పిల్లలు భవిష్యత్తులో ఏం కావాలి అనుకుంటున్నారో ఆ కలలు నిజమవుతాయన్నారు. డ్రీమ్ వాల్ కు సంబంధించి చాలామంది సాఫ్ట్వేర్ ఇంజనీర్లు, ఐఏఎస్ అధికారి, పోలీస్, ఐపీఎస్ అధికారి, కంపెనీకి సీఈవో కావడం లాంటివి పెట్టారని, పిల్లలు వినూత్నంగా వివిధమైన ఆలోచనలను చేయాలన్నారు. వాస్తవికత, సృజనాత్మకత అనేది చాలా ముఖ్యమని, అందరూ ఒకే బాటలో కాకుండా తమ ప్రత్యేకత ఏంటి అనేది ఆలోచించాలన్నారు. గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షలకు సంబంధించి టీచర్లను పెట్టి శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తామన్నారు. ఆడపిల్లలు బాగా చదవాలన్నది ఎమ్మెల్యే గారి ఆలోచన అని అన్నారు. మంత్రి నారా లోకేష్ కొత్త ఆలోచనలతో ఉన్నారని, పాఠశాలల రేషనలైజేషన్ ఎక్సర్సైజ్ పూర్తయిందని, బదిలీలు జరుగుతున్నాయని, డీఎస్సీ పరీక్షలను కూడా




ప్రభుత్వ మొదలుపెట్టిందని, అనంతపురం జిల్లాలో పరీక్షల జరుగుతున్నాయని, పాఠశాలల్లో అదనపు తరగతి గదులు ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా శాఖలో ప్రొడక్టివిటీ, క్వాలిటీ ఆఫ్ ఎడ్యుకేషన్ బాగుండాలని చర్యలు తీసుకోవడం జరుగుతోందని, విద్యాశాఖ అధికారులు కలిసికట్టుగా పని చేయాలన్నారు. షైనింగ్ స్టార్స్ ఇతర పిల్లలకు ఒక దిక్సూచిగా, గైడింగ్ స్టార్స్ గా ఉండాలన్నారు. ఇప్పుడు టెక్నాలజీ మీ చేతిలో ఉందని, సమయం ఎక్కువగా ఉందని, సమయాన్ని ఏం చేయాలో అర్థం కాక ఫోన్ చూడడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ ఫిజికల్ యాక్టివిటీలు చేయాలని, యోగా చేయాలని, సమయాన్ని దుర్వినియోగం చేసుకోరాదన్నారు. అందరూ దినచర్య, టైం టేబుల్ ఏర్పాటు చేసుకోవాలని, డాక్యుమెంటరీ లను చూస్తే ఐఏఎస్ అవుతారని, సోషల్ మీడియాలో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, రాష్ట్ర ముఖ్యమంత్రిని, ప్రధానమంత్రిని ఫాలో కావాలని, ప్రతి ఒక్కరూ తమ డైరెక్షన్ సరిదిద్దుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ షైనింగ్ స్టార్స్ కార్యక్రమం ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారని, ఇందుకు ధన్యవాదాలు తెలిపారు. ఇంతకుముందు ఎప్పుడూ లేనివిధంగా పదవ తరగతి, ఇంటర్ లో మంచి మార్కులు వచ్చిన వారిని గుర్తించి షైనింగ్ స్టార్స్ కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. కొంతమంది పిల్లలు తమ తండ్రులు చనిపోయినా తమ మేనమామ, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో చదువుకుంటున్నామని తెలపడం పట్ల చాలా బాధ కలుగుతోందని, తమ పిల్లలు కూడా వాళ్ల నాన్న చనిపోయినా కూడా అత్తమామల వల్ల డాక్టర్లు, ఇంజనీర్లు అయ్యారని, తండ్రి చనిపోతే చదవడం చాలా కష్టమన్నారు. విద్యార్థులు వెనుకడుగు వేయకుండా బాగా చదువుకుని పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. విద్యార్థులు ఎవరూ ఎవరూ సెల్ ఫోన్ లను వాడరాదని, అమ్మాయిలు అబ్బాయిలకు ధీటుగా చదువుకొని ముందుకు పోవాలన్నారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరిస్తామన్నారు.ఈ సందర్భంగా పలువురు విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు మాట్లాడుతూ షైనింగ్ స్టార్స్ కింద సన్మానించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం షైనింగ్ స్టార్స్ కింద 184 మంది 10వ తరగతి విద్యార్థులకు, 35 మంది ఇంటర్ విద్యార్థినీ విద్యార్థులకు ఒక్కొక్కరికి ఒక మెడల్, సర్టిఫికెట్, 20 వేల రూపాయల చొప్పున చెక్ లను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే అందజేసి వారిని సన్మానించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులతో జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే గ్రూప్ ఫోటో దిగారు. తదనంతరం విద్యార్థులతో కలిసి జిల్లా కలెక్టర్ భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కొండన్న, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ కేవిఎన్.మూర్తి, కురబ సంఘం డైరెక్టర్ కాటమయ్య, రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, ఆర్డీఓ కేశవనాయుడు, డిఈఓ ప్రసాద్ బాబు, డివిఈఓ వెంకటరమణ నాయక్, సమగ్ర శిక్ష ఏపిసి శైలజ, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, ఆయా శాఖల అధికారులు, ఎంఈఓలు, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు,

## కుక్క కరిచిందని ఆసుపత్రికి వెళ్తూ

# రోడ్డు ప్రమాదంలో తాతా, మనవడు మృతి...



కామారెడ్డి ,: కుక్క కరిచిందని ఆసుపత్రికి చికిత్స నిమిత్తం బయలుదేరిన తాతా, మనవాడిని రోడ్డు ప్రమాదంలో బస్సు యాక్సిడెంట్ అయి మృతి చెందిన సంఘటన కామారెడ్డి జిల్లాలో చోటుచేసుకుంది. రాజంపేట ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం... కామారెడ్డి జిల్లా రాజంపేట మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. గుండారం నుండి కామారెడ్డికి కుక్క కరిచిందని ఆసుపత్రికి చికిత్స నిమిత్తం టీవీఎస్ ఎక్సెల్ ద్విచక్ర వాహనంపై సిద్ధిరాములు తీసుకెళ్లాడు. ఈ క్రమంలోనే ఆర్టీసీ బస్సు టీవీఎస్ ఎక్సెల్ ను ఢీకొనగా ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులు ఒకరు దోమకొండ నడిపి సిద్ధిరాములు (50 ) కాగా మరొకరు మనువడు శ్రీహాస్ (04) అక్కడికక్కడే మృతి చెందారు. ప్రస్తుతానికి పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. బస్సు టైరు కిందనే మృతులు టీవీఎస్ ఎక్సెల్ ఇరుక్కుని ఉన్నాయి. పోలీసులు క్రేన్ సహాయంతో మృతదేహాలను బయటకు తీసినట్లు ఎస్సై తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## భారీ వర్షానికి కూలిన

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రహరి గోడ ...



కామారెడ్డి , : కామారెడ్డి జిల్లా కేంద్రంలోని రాత్రి రెండిటి నుండి కురుస్తున్న భారీ వర్షానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రహరి గోడ కూలిపోయింది. రాత్రి నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షానికి కళాశాల మైదానంలోని నిలిచిన నీరు మొత్తం మైదానం వెనుక భాగం వైపు ఉన్న కాలనీలోకి వర్షపు నీరు చేరింది. ప్రహరీ గోడ దిగివన ఉండడంతో నీరంతా ఒక్క చోటికి చేరింది. రోడ్డుపై ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రహరీ గోడ కూలిపోవడంతో అటు మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి జెసిబి సహాయంతో శిథిలాలను తొలగించారు. ఆ రోడ్డు మెడికల్ కళాశాలకు దారిగా ఉండేది. మున్సిపల్ అధికారులు స్పందించిన తీరును కాలిని వాసులు హర్షం వ్యక్తం చేశారు.

# అదుపుతప్పి ధాన్యం లారీ బోల్తా...



కామారెడ్డి : సోమవారం సాయంత్రం బాన్సువాడ వైపు నుండి నిజామాబాద్ వైపు బియ్యం లోడుతో వెళ్తుంది. సదాశివ నగర్ మండలం లింగంపల్లి స్టేజి వద్దకు రాగానే లారీ స్పీడుకు అదుపుతప్పి బోల్తా కొట్టింది. డ్రైవర్ కు స్వల్ప గాయాలు అయ్యాయి. లారీ యజమాని అక్కడికి చేరుకొని ట్రాఫిక్ కు ఇబ్బంది కలగకుండా జెసిబి సహాయంతో లారీని పక్కకు తీయించారు.

## సింధు జలాల ఒప్పందం

# నిలిపివేతతో పాకిస్థాన్‌లో నీటి సంక్షోభం

పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతిగా సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేసిన భారత్


పాకిస్థాన్‌లో నీటి సంక్షోభం

సింధు నదీ వ్యవస్థ నుంచి నీటి విడుదలలో 13.3 శాతం కోత

పాక్ పంజాబ్‌లో ఖరీఫ్ పంటలపై ప్రభావం

ఒప్పందం పునఃపరిశీలించాలని కోరుతూ భారత్‌కు పాక్ నాలుగుసార్లు లేఖలు

వర్షాకాలంలో వరద సమాచారం అందక పాక్‌కు ముంపు ముప్పు పెరిగే అవకాశం



పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం భారత్ తీసుకున్న కఠిన నిర్ణయంతో పాకిస్థాన్ తీవ్ర నీటి సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. 1960 నాటి సింధు జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేయడంతో, ఇప్పటికే నీటి కొరతతో అల్లాడుతున్న పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌కు సింధు నదీ వ్యవస్థ నుంచి అందే నీటిలో భారీగా కోత పడింది. జూన్ 5న సింధు బేసిన్ నుంచి పాక్ డ్యామ్‌లకు 1,24,500 క్యూసెక్కుల నీరు మాత్రమే విడుదలైందని, గత ఏడాది ఇదే సమయానికి ఇది సుమారు 1,44,000 క్యూసెక్కులుగా ఉందని పాకిస్థాన్ ఇండస్ రివర్ సిస్టమ్ అథారిటీ (ఐఆర్ఎస్ఏ) నివేదిక వెల్లడించింది. ఈ లెక్కన నీటి విడుదలలో ఏడాది ప్రాతిపదికన 13.3 శాతం తగ్గుదల నమోదైంది. ఈ నీటి కొరత ఖరీఫ్ పంటల సాగుపై తీవ్ర ప్రభావం చూపుతుందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాకిస్థాన్‌లోని సింధు నదీ వ్యవస్థకు అనుసంధానించిన నదులు, జలాశయాల్లో నీటి మట్టాలు గణనీయంగా తగ్గాయని, దీంతో అక్కడి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కేంద్ర జల సంఘం మాజీ ఛైర్మన్ ఏకే బజాజ్ తెలిపారు. సాధారణంగా జూన్ చివరి వారం లేదా జూలై మొదటి వారంలో పాక్ పంజాబ్‌కు రుతుపవనాలు చేరుకుంటాయని, అప్పటివరకు ఈ సంక్షోభం మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని ఆయన అన్నారు. పహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది మరణించిన ఘటన అనంతరం భారత్ ఈ ఒప్పందాన్ని నిలిపివేసింది. సింధు జలాల ఒప్పందం ప్రకారం రావి, జీలం, సింధు నదులు పాకిస్థాన్‌కు కేటాయించబడినప్పటికీ, అవి భారత్ గుండా ప్రవహించి పాక్‌లోకి వెళతాయి. సట్లెజ్, బియాస్, చీనాబ్ నదులపై భారత్‌కు హక్కులున్నాయి. పశ్చిమ నదుల జలాలను కూడా పాక్‌కు నష్టం వాటిల్లకుండా వాడుకునే హక్కు భారత్‌కు ఉంది. ఒప్పందం నిలిపివేతతో పశ్చిమ నదుల ప్రవాహాన్ని భారత్ కొంతవరకు నియంత్రించగలుగుతోంది. అంతేకాకుండా, నదుల నీటిమట్టంపై భారత్ సమాచారం పంచుకోకపోవడంతో వర్షాకాలంలో పాకిస్థాన్‌కు వరద ముప్పు కూడా పెరిగిందని ఏకే బజాజ్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, సింధు జలాల ఒప్పందంపై తమ నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని కోరుతూ పాకిస్థాన్ ఇప్పటికే నాలుగుసార్లు భారత్‌కు లేఖలు రాసింది. పాకిస్థాన్ జలవనరుల మంత్రిత్వ శాఖ కార్యదర్శి సయ్యద్ అలీ ముర్తాజా ఈ లేఖలను భారత జలశక్తి మంత్రిత్వ శాఖకు పంపగా, వాటిని విదేశాంగ శాఖకు పంపించారు. అయితే, పాకిస్థాన్ సరిహద్దు ఉగ్రవాదానికి మద్దతు ఇవ్వడం ఆపేంతవరకు ఈ నిర్ణయంలో ఎలాంటి మార్పు ఉండబోదని భారత్ స్పష్టం చేసింది.

# సీఎం చంద్రబాబు విజన్-2047 యాక్షన్ ప్లాన్ తో రాష్ట్ర భవిష్యత్ మారనుంది

ఆయన స్ఫూర్తితోనే రాప్తాడు


నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నాం

సీఎం చంద్రబాబు నిర్వహించిన వీడియో

కాన్ఫరెన్స్ లో ఎమ్మెల్యే పరిటాల సునీత

రాప్తాడు మండల కేంద్రంలో యోగాంధ్ర ర్యాలీ

యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలన్న సునీత



అనంతపురర్ : ముఖ్యమంత్రి చంద్రబాబు అన్ని నియోజకవర్గాల్లో చేపట్టిన 2047-విజన్ యాక్షన్ ప్లాన్ రాష్ట్ర భవిష్యత్తును మార్చునుందని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబు స్వర్ణాంధ్ర కార్యాలయాలను వర్చువల్‌గా ప్రారంభించి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో రాప్తాడు ఎంపీడీఓ కార్యాలయం నుంచి ఎమ్మెల్యే పరిటాల సునీత ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన సందేశాన్ని ఆమె అధికారులతో విన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ముఖ్యంత్రి చంద్రబాబు ఎంతో దూర



%ఖు%దృష్టితో ఆలోచిస్తున్నారని.. రానున్న నాలుగేళ్లలో అభివృద్ధి ఎలా ఉంటుందో చూస్తారన్నారు. అన్ని నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్క్ లు ఏర్పాటు చేస్తున్నారని.. అందులో భాగంగా దాదులూరులో ఇప్పటికే ఎంఎస్ఎంఈ పార్కు ప్రారంభించామన్నారు. రాప్తాడు నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేకమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్టు చెప్పారు. వైసీపీ నాయకుల హయాంలో జాకీ పరిశ్రమను కమీషన్ల కోసం వెళ్లగొట్టారని.. ఈ స్థానంలో గార్మెంట్స్ పరిశ్రమను తీసుకురావాల్సి ఉందన్నారు. అలాగే పేరూరు జలాశయానికి నీరు తీసుకొస్తే.. వ్యవసాయం వృద్ధి సాధించడంతో పాటు పరిశ్రమలు కూడా వచ్చే అవకాశం ఉందన్నారు. రాప్తాడు నియోజకవర్గం ఎక్కువ భాగం బెంగళూరు జాతీయ రహదారికి ఆనుకుని ఉందని.. రియల్ ఎస్టేట్, వ్యవసాయ రంగాలతోపాటు సోలార్ మరియు ఇతర పరిశ్రమల ఏర్పాటుకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. పీ4 కార్యక్రమం ద్వారా పేదరిక నిర్మూలనకు చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. ఆయన స్ఫూర్తితో రానున్న నాలుగేళ్లలో అనేక కార్యక్రమాలు చేపడుతామని ఎమ్మెల్యే సునీత అన్నారు.

**యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలి..**

**ఎమ్మెల్యే సునీత పిలుపు**

యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని.. యోగా ద్వారానే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. యోగాంధ్ర-2025 కార్యక్రమంలో భాగంగా రాప్తాడులో అవగాహన ర్యాలీ నిర్వహించారు. నగరంలో ఎంపీడీఓ కార్యాలయం నుంచి రాప్తాడు మండల కేంద్రంలోని ప్రధాన వీధుల మీదుగా ఈ ర్యాలీ సాగింది. ఈకార్యక్రమంలో అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు నెల రోజులపాటు యోగాపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఇటీవల చాలా మంది సరైన వ్యాయమం లేక అనారోగ్యం బారిన పడుతున్నారన్నారు. కనీసం రోజులో అరగంట పాటు యోగా చేయడం వలన ఎంతో మానసిక ఉల్లాసం, ఆరోగ్యం ఉంటుందన్నారు. యోగా అన్నది కేవలం పట్టణాల్లో వినిపిస్తుంటుందని.. కానీ గ్రామీణ ప్రాంతాలకు కూడా విస్తరించి యోగాతో ఆరోగ్యాన్ని కాపాడుకునేలా చేసేలే ముఖ్యమంత్రి ఈ కార్యక్రమాలు చేయాలని ఆదేశించారన్నారు. విద్యార్థుల దగ్గర నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరికి యోగా దైనందిన కార్యక్రమం కావాలని ఎమ్మెల్యే సునీత అన్నారు...

# సాక్షి పత్రిక, టీవీని దేశం నుంచి బహిష్కరించాలి

భారతీ రెడ్డి కచ్చితంగా దీనిపై క్షమాపణ చెప్పాల్సింది

కూటమి పార్టీ నాయకుల డిమాండ్

ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశాలతో

ఆందోళన చేపట్టిన నాయకులు

సాక్షి కార్యాలయం ముట్టడికి ప్రయత్నించిన

కూటమి నాయకులు

మధ్యలోనే అడ్డుకున్న పోలీసులు..

అక్కడే బైఠాయించి నిరసన




అనంతపురం : సభ్య సమాజం తలదించుకునేలా వ్యవహరిస్తున్న సాక్షి పత్రిక, టీవీని దేశం నుంచి బహిష్కరించాలని అనంతపురం జిల్లా కూటమి పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. అమరావతి వేశ్యల రాజధాని అంటూ సాక్షి ఛానల్ డిబెట్ లో విశ్లేషకుడు కృషంరాజు వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ అనంతపురం



అర్బన్ నియోజకవర్గంలోని కూటమి పార్టీల నాయకులు సాక్షి కార్యాలయాన్ని ముట్టడించే ప్రయత్నం చేశారు. అప్పటికే అప్రమత్తంగా ఉన్న పోలీసులు సాక్షి కార్యాలయం వద్దనే వారిని అడ్డుకున్నారు. దీంతో వారు రోడ్డు పై బైఠాయించి ఆందోళనకు దిగారు. సాక్షి పత్రికకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో మహిళల్ని అవమానపరిచేలా కించపరిచేలా వ్యవహరించిన పార్టీ ఏదైనా ఉందంటే అది వైసీపీ మాత్రమేనన్నారు. గతంలో ఒక ఎమ్మెల్సీ చేసిన వ్యవహారం, గోరంట్ల మాధవ్ లాంటి వ్యక్తుల వీడియోలు ఇందుకు తార్కాణం అన్నారు. తాజాగా సాక్షి ఛానల్ చర్చలో విశ్లేషకుడంటూ కృష్ణంరాజు అనే సంస్కార హీనుడి అమరావతి మహిళల గురించి దారణంగా మాట్లాడితే సీనియర్ జర్నలిస్టు అని చెప్పుకునే కొమ్మినేని శ్రీనివాస్ నవ్వడం ఏంటని ప్రశ్నించారు. కూటమి గెలిచినప్పటి నుంచి ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నారని.. కూటమి పార్టీల మధ్య విబేధాలు వచ్చేలా వ్యవహరిస్తున్నారన్నారు. ఇలాంటి పత్రికను పూర్తిగా దేశం నుంచి బహిష్కరించాలన్నారు. ఎంతో గొప్ప మనసుతో అమరావతి ప్రాంత మహిళలు తమ భూముల్ని త్యాగం చేస్తే.. వారిని వైసీపీ నాయకులు మొదటి నుంచి అవమానించేలా మాట్లాడుతున్నారన్నారు. ఇప్పుడు ఇంకా బరితెగించి.. సాక్షి ఛానల్ లైవ్ లో అమరావతి వేశ్యల రాజధాని అని మాట్లాడటం దుర్మార్గం అన్నారు. ఇప్పటికే అమరావతి ప్రాంత మహిళలు వైసీపీ నాయకుల తీరుతో చాలా సార్లు అవమానపడ్డారన్నారు. ఇక ఇలాంటి వారిని ఉపేక్షించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కొమ్మినేనిని అరెస్ట్ చేశారని.. కృష్ణంరాజును కూడా అరెస్ట్ చేసి తీహార్ జైలుకు తరలించాలన్నారు. అమరావతి ప్రాంతంలో వేశ్యలు ఉన్నారంటే.. అదే ప్రాంతం ఉంటున్న కృష్ణంరాజు భార్య, పిల్లలు కూడా అదే పని చేస్తున్నారా అని నిలదీశారు. ఇవాళ వారు చేసిన నీచమైన వ్యాఖ్యలకు మహిళా లోకం కన్నీరు పెట్టుకుంటోందన్నారు. కానీ భారతి రెడ్డి కనీసం చీమ కుట్టినట్టు కూడా వ్యవహరించడం లేదన్నారు. వైసీపీ నాయకులను 11సీట్లకు పరిమితం చేసినా వారికి సిగ్గు రావడం లేదన్నారు. ఇప్పటికైనా దీనిపై జగన్, భారతీరెడ్డిలు క్షమాపణ చెప్పకపోతే.. తాడేపల్లి ప్యాలెస్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుల్జాపూర్ స్వప్న, తెలుగుమహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సైపుద్దీన్, బిజెపి యువమోర్చా జిల్లా అధ్యక్షుడు అశోక్ రెడ్డి, జనసేన నగర ప్రధాన కార్యదర్శి ఇమామ్ హుస్సేన్, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గుత్తా ధనంజయ నాయుడు, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ మూర్తి, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కడియాల కొండన్న, కార్పొరేటర్ బాలాంజనేయులు, మాజీ కార్పొరేటర్ మల్లెల దుర్గేష్, తెలుగు యువత నగర అధ్యక్షుడు బొమ్మినేని శివ, టి ఎన్ టి యు సి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మోహన్ కుమార్, ఎస్సీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి వన్నూరప్ప, బీసీ సెల్ నగర అధ్యక్షుడు గోపాల్ గౌడ్, టిడిపి నగర కార్యదర్శి గోళ్ల సుధాకర్ నాయుడు, తెలుగు మహిళలు నాయుడమ్మ, కంటాదేవి, అయేషా, తెలుగుయువత నాయకులు బండి కాశీ విశ్వనాథ్, వేలూరు మారుతి నాయుడు, సరిపూటి శ్రీకాంత్, జస్వంత్ వ్యాస్, తెలుగుదేశం పార్టీ ఈడిగ నాగభూషణం, డాక్టర్ హరి, దాదా, సిరిశాల రాంబాబు, హరికృష్ణ, శ్రీనివాస్ గౌడ్, బిల్డర్ రాము, జనసేన పార్టీ మహిళ నాయకులు జయమ్మ, అనసూయ, సరిత, శరణ్య, జ్యోతి, శైలజ బిజెపి జనసేన టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు చైతన్య ప్రజ్వలనం




పద్యం ప్రాచీనం. ఎన్నికలు ఆధునికం. సాహితీ ప్రవీణుడైన కవి ఏనుగు నరసింహారెడ్డి ఈ రెండింటికీ తన కవితా ప్రతిభతో వారధి కట్టి ప్రజలను చైతన్య శిఖరపు అంచులదాకా నడిపిస్తాడు. ప్రజల భాషలో పద్యాలను సరికొత్తగా మెరిపిస్తాడు. తన తెలంగాణ మట్టితల్లి మాటల నుడికారపు సొంపులతో ప్రజాస్వామ్యానికి మూలాధారమైన ఓటు విలువను బోధపరుస్తాడు. ప్రస్తుత సమాజపు ఎన్నికల తీరు తెన్నులను పాఠకులకు త్రీడీ చిత్రంగా చూపిస్తాడు. 'ఏడుకోలల బాయి' అనే ఎన్నికల శతకంలోకి పాఠకులను దింపి వారి హృదయాల్లో చైతన్య జల్లులను కురిపిస్తాడు. సాధారణంగా కవి కంటి ముందు కదలాడిన దృశ్యం, ఆ కవి అనుభవంలోని ఒక విషయ ప్రభావం పద్యం, కథ, కవిత లేదా ఇతర ఏదైనా సాహితీ రూపకంగా ఆవిర్భవిస్తుంది. అంతటితో ఆగిపోక ఆ సాహితీ రూపకం ప్రభావం సంఘం మీద కూడా పడుతుంది. తద్వారా అజ్ఞానావస్థలో ఉన్న ప్రజానీకంలో జ్ఞానాన్ని ప్రజ్వలిస్తుంది. కవిగా, ప్రజాసేవకుడిగా, అడిషనల్ కలెక్టర్‌గా ఎదిగిన క్రమంలో ఏనుగు నరసింహారెడ్డి తన అనుభవంలోకి వచ్చిన వివిధ అంశాల నుంచి వారిలో పెంపొందిన భావ సముదాయం శక్తివంతమైనది. అది కవి చుట్టూ ఉన్న సమాజానికి ఎంతో శ్రేయోదాయకమైనది. ప్రజా సంక్షేమాన్ని కోరుకుంటూ ప్రజలకు, నాయకులకు సరైన దిశా నిర్దేశం చేస్తూ నూతన సమాజ నిర్మాణానికి మార్గం చూపిందీ 'ఏడుకోలల బాయి' ఎన్నికల శతకం. పారిశ్రామిక విప్లవం, జమీందారీ వ్యవస్థను పెకిలించింది. సమాజాన్ని అనేక విధాలుగా ముందుకు తీసుకువెళ్లింది. రాజులు, జమీందారుల కాలం పోయింది. రాజకీయ అధికారం ప్రజలకు, ప్రజలచే ఎన్నుకోబడిన వారి సొంతమైంది. వ్యవసాయరంగం నుంచి పారిశ్రామికరంగం వైపు మానవ వనరుల ప్రయాణం విస్తృతమైంది. పెట్టుబడిదారీ విధానానికి దారులు తెరుచుకున్నాయి. నగరీకరణ, ఆధునీకీకరణలతో ఆర్థిక వ్యవస్థలో పెనుమార్పులు వచ్చాయి. నూతన భావాలు, ఆదర్శాలు మొలకెత్తాయి. ఫలితంగా కాలక్రమంలో ప్రజాస్వామ్య భావన పురుడు పోసుకున్నది. స్వేచ్ఛ, స్వాతంత్ర్యాల పరిధి పెరిగింది. ప్రజల కొరకు, ప్రజల యొక్క, ప్రజల చేత ఏర్పడే ప్రభుత్వంగా వ్యవస్థ రూపొందింది. ఈ వ్యవస్థకు ఎన్నికలు మూలస్తంభమయ్యాయి. పౌరులకు ఓటు హక్కు కల్పించబడి తద్వారా పాలకుడు ఎన్నుకోబడుతున్నాడు. కాకపోతే ఇక్కడ ప్రజల కోసం ఎన్నుకోబడుతున్న ప్రజా ప్రతినిధులు పలురకాల పార్టీలకు చెంది ఉండటం ఫలితంగా ప్రజా ప్రభుత్వం, పార్టీ ప్రభుత్వంగా వ్యవహరించడం సర్వకాలావస్థల్లోనూ చూస్తూ ఉన్నాం. ఫలితంగా ప్రజాస్వామ్య మనుగడ ప్రశ్నార్థకమవుతున్నది. ప్రస్తుత వ్యవస్థలో ఎన్నికలు ఒక ఆట. ప్రజాస్వామ్యం పేరుతో ప్రజల నెత్తిన కుచ్చుటోపీలు పెట్టి, వారిని లాలిస్తుందో, పాలిస్తోందో తెలియని సందిగ్ధకర రాజకీయ పరిస్థితులు నేడు నెలకొని ఉన్నాయి. ఆ ఆవేదనల నుంచి పుట్టుకొచ్చినదే ఈ 'ఏడుకోలల బాయి' ఎన్నికల శతకం. ఈ శతకంలో లేనిదేది ఎన్నికల్లో లేదు. ఒక్కో పద్యాన్ని చదువుకుంటూ పోవడం తప్ప ఇంకేదో కొత్తగా విశ్లేషించాలని విమర్శకుడికీ అనిపించదు. మచ్చుకు ఈ పద్యం చూస్తే "ఓటరా! పరికించి ఒకసారి చూడరా/ అభ్యర్థి అనువాడి లభ్యచరిత/ పౌరుడా! క్యాండేటు పల్కులన్ ఆలించు/ సత్యమ్ము ఎంతొ? అసత్యమెంతొ?/ వారు జేసెడి గొప్ప వాగ్దానముల లిస్టు/ ఓర్పుగా చూడోయి తీర్పునివ్వు/ మాటకూ చేతకూ మాలావు దూరాలు/ పెట్టువాడిని కనిపెట్టి చూడు/ మనల జేరిన యపుడన్న మాట తీరు/ మనము వెళ్లిన వేళలో మడత బడుట/ లేని వాడెవ్వడో గాంచు లెక్కలేసి/ అతనికిచ్చేయి నీ ఓటు అదిరిపోవు!/ మాయమాటల హామీల మర్మమెరిగి/ గుర్తులేకుండా ఓటెట్ల గుద్దుతావు?/ ఓరి ఎంకన్న! దోస్తుగా! ఒర్లుబోతు!/ ఒక్కమాటన్న వినవార! తిక్కలోడ!" ఓటరుకు అందించాల్సిన చైతన్యాన్ని అక్షరమక్షరంలో కవి ఒలికించాడు. ఎన్నికలు వచ్చినయంటే నేతలు చెప్పే మాటలకు, చేసే వాగ్దానాలకు అంతూ పొంతూ ఉండదు. కానీ పౌరుడు వివేచించగలగాలని కవి భావించాడు. ఇలాంటి పద్యాలను చదువుతున్నప్పుడు, ఆ భావాన్ని నెమరువేసుకుంటున్నప్పుడు నరసింహారెడ్డిలో దార్శనికుడు, మానవవాది ఎం.ఎన్.రాయ్ కనిపిస్తారు. ఒక విధంగా కవి ఏనుగు కూడా ప్రజాభివృద్ధిని కాంక్షిస్తూ రెండు పార్టీలు చాలదా? ప్రజలు అభివృద్ధి పథంలో నడవడానికి అని ఉద్బోధిస్తాడు. సంఘ సం స్కరణను గట్టిగా సంకల్పిస్తూ నరసింహారెడ్డి రచించిన పద్యాలు పాఠకుల్లోనే కాదు, ఏలికల్లో నూ, ప్రజలందరి హృదయాల్లోనూ నిలిచిపోతాయి. 'కవిత్వం కవిత్వం కోసం కాదు, అది సమాజ హితం కోసం అని నమ్మినవాడు' అని నరసింహారెడ్డిని ఉద్దేశించి గుడిపాటి ప్రస్తావించిన మాటలు, 'ఈ శతకం కవితా మ్యానిఫెస్టో' అన్న ఆచార్య ఎస్.రఘు మాటలు అక్షర సత్యాలు.

# ఐఐటీ విద్యార్థులకు కొత్త కష్టం..
# జాయినింగ్ రోజునే ప్లేస్‌మెంట్ ఆఫర్ రిజెక్ట్..!



ఇంజినీరింగ్ చదువుతున్న విద్యార్థులకు ప్లేస్‌మెంట్ ఆఫర్ అంటే ఎంతో గొప్ప విషయం. చదువు పూర్తికాక ముందే ఉద్యోగం పొందడం వారికి చాలా ఆనందాన్ని ఇస్తుంది. అయితే జాయినింగ్ తేదీనే ఆ ప్లేస్‌మెంట్ ఆఫర్ రివోక్ చేస్తున్నారని ముంబై ఐఐటీ విద్యార్థులు వాపోతున్నారు. ఉద్యోగం వచ్చిందనే ఆనందం లేకుండా పోతుందని బాధపడుతున్నారు. ఈ నేపథ్యంలో ప్లేస్‌మెంట్స్ విషయంలో జరుగుతున్న అన్యాయం గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. కొత్త ఉద్యోగ ఆఫర్లను స్వీకరించడం అనేది ఇంజినీరింగ్ విద్యార్థులకు కలగా ఉంటుంది. ఆఫర్ రాగానే తమ లైఫ్ సెట్ అయిపోయినట్లే అని భావిస్తూ ఉంటారు. ఫ్యామిలీతో పాటు ఫ్రెండ్స్‌కు ఈ విషయాన్ని చెప్పి ఆనందపడుతూ ఉంటారు. అయితే జాయినింగ్ రోజునే సారీ మీ ఆఫర్ రిజెక్ట్ చేశామని మెసేజ్ వస్తే ఆ విద్యార్థి పరిస్థితి ఎలా ఉంటుంది? ఇప్పటికే విషయాన్ని అందరికీ చెప్పిన తాను నలుగురిలో తల ఎలా ఎత్తుకోవాలో? అనే అవమాన భారంతో చాలా మంది కుమిలి పోతున్నారు. ఈ విషయాన్ని పక్కనపెడితే ఇప్పటికే ఉద్యోగం చేస్తున్న వారు మంచి భవిష్యత్ కోసం వన్ మంత్ నోటీస్ ఇచ్చి కొత్త ఉద్యోగంలో చేరుదామనుకుంటే ఈ రివోక్ లెటర్ మానసికంగా కుంగదిస్తుంది. ఐఐటీ బాంబే విద్యార్థి ప్రసాద్ చౌరే అనే విద్యార్థికి ఇలాంటి కష్టమే వచ్చింది. గత సంవత్సరం డిసెంబర్‌లో, క్యాంపస్ ప్లేస్‌మెంట్ సమయంలో చౌరేకు బిజినెస్ అనలిస్ట్‌గా ఆఫర్ వచ్చింది. అతని ఆన్‌బోర్డింగ్ పత్రాలను సేకరించిన కంపెనీ నుంచి అధికారిక ఆఫర్ లెటర్‌ను పొందడమే కాకుండా డ్యూయల్ ఎంప్లాయిమెంట్‌ను నిషేధిస్తూ ఒక ప్రకటనపై సంతకం చేశాడు. జూన్ 2న చేరడానికి కొన్ని రోజుల ముందు చౌరే తన ఆన్‌బోర్డింగ్ వాయిదా గురించి సందేశం అందుకున్నాడు. చేంజ్ ఇన్ రిక్వైర్‌మెంట్స్ ఫర్ ఫ్యూచర్ బిజినెస్ అని మెన్షన్ చేస్తూ అతడికి మెయిల్ వచ్చింది. దీంతో కంగుతినడం అతని వంతు అయ్యింది. కలల ఉద్యోగం గురించి అందరికీ చెప్పానని చివరకు ఇలా అయ్యిందని వాపోయాడు. తోటి లింక్డ్‌ఇన్ వినియోగదారులు కామెంట్స్‌లో విభాగానికి వెళ్లి చౌరేకు మద్దతు తెలిపారు. మరికొందరు చివరి క్షణంలో ఇలాంటి రద్దులు ఎలా సాధారణ పద్ధతిగా మారాయో? అని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో కంపెనీ ఆఫర్లను రద్దు చేయడం అనేది ఒక సాధారణ ధోరణిగా మారుతోంది. అయితే చేసేదేమి లేదని భవిష్యత్‌పై ఆశావాద దృక్పథాన్ని కొనసాగిస్తూ, ఉద్యోగ అవకాశాలకు సంబంధించిన సూచనలను అందించమని అభ్యర్థిస్తూ ప్రసాద్ చౌరా తన పోస్ట్‌ను ముగించారు.ఐఐటీ విద్యార్థులకు కొత్త కష్టం..జాయినింగ్ రోజునే ప్లేస్‌మెంట్ ఆఫర్ రిజెక్ట్..! ఇంజినీరింగ్ చదువుతున్న విద్యార్థులకు ప్లేస్‌మెంట్ ఆఫర్ అంటే ఎంతో గొప్ప విషయం. చదువు పూర్తికాక ముందే ఉద్యోగం పొందడం వారికి చాలా ఆనందాన్ని ఇస్తుంది. అయితే జాయినింగ్ తేదీనే ఆ ప్లేస్‌మెంట్ ఆఫర్ రివోక్ చేస్తున్నారని ముంబై ఐఐటీ విద్యార్థులు వాపోతున్నారు. ఉద్యోగం వచ్చిందనే ఆనందం లేకుండా పోతుందని బాధపడుతున్నారు. ఈ నేపథ్యంలో ప్లేస్‌మెంట్స్ విషయంలో జరుగుతున్న అన్యాయం గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం.

# వినియోగదారులకు గూడ్‌న్యూస్..
# కేంద్రం కీలక నిర్ణయం.. తగ్గనున్న వంట నూనె ధరలు



గత కొన్ని నెలలుగా వంట నూనెల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. 2024 సెప్టెంబర్‌లో ప్రభుత్వం దిగుమతి సుంకాన్ని పెంచింది. ఇది దేశీయ పరిశ్రమను ప్రోత్సహించే లక్ష్యంతో ఉంది. కానీ ఈ నిర్ణయం వ్యతిరేక ప్రభావాన్ని చూపింది. అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు కూడా పెరిగాయి.. విపరీతంగా పెరుగుతున్న వంట నూనె ధరలు సామాన్యుల వంటగది బడ్జెట్‌ను పెంచేస్తున్నాయి. సెప్టెంబర్ 2024లో ప్రభుత్వం దిగుమతి సుంకాన్ని పెంచింది. ఆ తర్వాత అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు కూడా పెరిగాయి. వంటగదిలో ఉపయోగించే నూనె మరింత ఖరీదైనదిగా మారింది. కానీ ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ఉపశమనం కలిగించే వార్తను అందించింది. ముడి వంట నూనెలపై ప్రాథమిక కస్టమ్స్ సుంకం ని ప్రభుత్వం 20% నుండి 10%కి తగ్గించింది. ఈ తగ్గింపు ముడి పొద్దుతిరుగుడు, సోయాబీన్, పామాయిల్‌పై వర్తిస్తుంది.

**ముడి చమురుపై సుంకాన్ని ఎందుకు తగ్గించారు?**

గత కొన్ని నెలలుగా వంట నూనెల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. 2024 సెప్టెంబర్‌లో ప్రభుత్వం దిగుమతి సుంకాన్ని పెంచింది. ఇది దేశీయ పరిశ్రమను ప్రోత్సహించే లక్ష్యంతో ఉంది. కానీ ఈ నిర్ణయం వ్యతిరేక ప్రభావాన్ని చూపింది. అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు కూడా పెరిగాయి. రెండింటి మిశ్రమ ప్రభావం భారతదేశంలో వంట నూనెల ధరలు మరింత పెరిగాయి. సామాన్యుడి వంటగదిలో గందరగోళం నెలకొంది. ప్రజలు నూనె బాటిల్ కొనడానికి ముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించే పరిస్థితి ఉంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు ముడి వంట నూనెలపై కస్టమ్స్ సుంకాన్ని 20% నుండి 10% కు తగ్గించాలని నిర్ణయించింది. ఈ తగ్గింపు ముఖ్యంగా ముడి పొద్దుతిరుగుడు, సోయాబీన్, పామాయిల్‌లకు వర్తిస్తుంది. ఈ నూనెలను భారతదేశంలో వంట కోసం విస్తృతంగా ఉపయోగిస్తారు. ఈ చర్య చమురు ధరలను తగ్గిస్తుందని, వినియోగదారులకు ఉపశమనం కలిగిస్తుందని ప్రభుత్వం విశ్వసిస్తోంది. ఇప్పుడు ముడి చమురు, శుద్ధి చేసిన చమురు మధ్య సుంకంలో తేడా 8.75% నుండి 19.25%కి పెరగడం అంటే ఏమిటో అర్థం చేసుకుందాం. సరళంగా చెప్పాలంటే, ముడి నూనె అంటే నేరుగా దిగుమతి చేసుకుని శుద్ధి చేయని ఆయిల్. మరోవైపు శుద్ధి చేసిన నూనె అంటే ఇప్పటికే ప్రాసెస్ చేసినది. అలాగే ప్రత్యక్ష వినియోగానికి సిద్ధంగా ఉండేది. గతంలో ముడి ఆయిల్, శుద్ధి చేసిన ఆయిల్ మధ్య సుంకంలో వ్యత్యాసం 8.75% మాత్రమే. అంటే, శుద్ధి చేసిన నూనెను దిగుమతి చేసుకోవడం అంత ఖరీదైనది కాదు. కానీ ఇప్పుడు ప్రభుత్వం ముడి చమురుపై సుంకాన్ని తగ్గించి ఈ వ్యత్యాసాన్ని 19.25%కి తగ్గించింది. దీని కారణంగా కంపెనీలు ఇప్పుడు ముడి ఆయిల్ దిగుమతి చేసుకుని భారతదేశంలోనే శుద్ధి చేయడానికి ఇష్టపడతాయి. ఇది దేశంలో శుద్ధి పరిశ్రమను పెంచుతుంది. ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. అలాగే శుద్ధి చేసిన నూనెల దిగుమతి తగ్గుతుంది. అలాగే, ముడి ఆయిల్ ధర తగ్గింపు కారణంగా శు ద్ధి చేసిన నూనె ధర కూడా తగ్గవచ్చు. వినియోగదారులకు గూడ్‌న్యూస్.. కేంద్రం కీలక నిర్ణయం.. తగ్గనున్న వంట నూనె ధరలు

# విజయ్ మాల్యాకు వివిధ దేశాలలో
# ఎలాంటి ఆస్తులు ఉన్నాయి? వాటి విలువ ఎంత?



28 సంవత్సరాల వయసులో మాల్యా యునైటెడ్ బ్రూవరీస్ గ్రూప్ చైర్మన్ అయ్యాడు. తన వ్యాపారాన్ని మద్యం, విమానయాన సంస్థలు, రియల్ ఎస్టేట్, క్రీడలలో పెట్టుబడి పెట్టాడు. దీని ద్వారా అతను తన బ్రాండ్ విలువను పెద్ద ఎత్తున పెంచుకున్నాడు. ఫార్ములా 1లో స్పాన్సర్‌షిప్.. భారతదేశంలో కేసులు ఎదుర్కొంటున్న సమయంలో దేశం విడిచి పారిపోయిన వ్యక్తులలో విజయ్ మాల్యా ఒకరు. ఆయన ఒక తెలివైన వ్యాపారవేత్త, క్రీడాభిమాని. రాజకీయ అనుభవజ్ఞుడు. కింగ్ ఫిషర్ ఎయిర్‌లైన్స్ మూసివేత తర్వాత మాల్యా దురదృష్టం ప్రారంభమైంది. ఆర్థిక అవకతవకలు, రుణాలు తిరిగి చెల్లించకపోవడం వంటి కొన్ని తీవ్రమైన ఆరోపణలను ఆయన ఎదుర్కొన్నారు. 2016లో దేశం విడిచి వెళ్లిన వ్యక్తి తిరిగి రాలేదు. విజయ్ మాల్యా చెప్పిన దాని ప్రకారం, బ్యాంకుల నుండి అతను పొందిన రుణాలు రూ.4,000 కోట్ల కంటే కొంచెం ఎక్కువగా ఉండవచ్చు. వడ్డీ అంతా కలిపితే రూ.6,203 కోట్లు అవుతుంది. అయితే ప్రభుత్వం అతని ఆస్తులను స్వాధీనం చేసుకుని రూ.14,131.60 కోట్లు రికవరీ చేసినట్లు తెలుస్తోంది. అయితే తాను తీసుకున్న దానికంటే ఎక్కువ రికవరీ చేసినట్లు మాల్యా ఆరోపణ. భారతదేశంలో విజయ్ మాల్యాకు చెందిన అనేక ఆస్తులను బ్యాంకులు జప్తు చేశాయి. అయితే, విజయ్ మాల్యాకు ఇప్పటికీ అపారమైన ఆస్తులు ఉన్నాయి. విజయ్ మాల్యాకు భారతదేశంలోనే కాకుండా విదేశాలలో కూడా వ్యాపారాలు ఉన్నాయి. ఫోర్బ్స్ ది ఇండిపెండెంట్ ప్రకారం.. కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు %ఞూ% జట్టు మాజీ యజమాని విజయ్ మాల్యా నికర విలువ 2013లో 750 మిలియన్ల నుండి జూలై 2022 నాటికి1.2 బిలియన్లకు పెరిగింది. అయితే, అతని ఎయిర్‌లైన్ సామ్రాజ్యం ఆర్థిక పతనం, చట్టపరమైన సవాళ్లు మాల్యాను తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టాయి. 28 సంవత్సరాల వయసులో మాల్యా యునైటెడ్ బ్రూవరీస్ గ్రూప్ చైర్మన్ అయ్యాడు. తన వ్యాపారాన్ని మద్యం, విమానయాన సంస్థలు, రియల్ ఎస్టేట్, క్రీడలలో పెట్టుబడి పెట్టాడు. దీని ద్వారా అతను తన బ్రాండ్ విలువను పెద్ద ఎత్తున పెంచుకున్నాడు. ఫార్ములా 1లో స్పాన్సర్‌షిప్ ఒప్పందాలతో అతను ఒక ప్రధాన వ్యాపారవేత్తగా ఎదిగాడు. అమెరికాలోని న్యూయార్క్‌లోని ట్రంప్ ప్లాజాలో విజయ్ మాల్యాకు ఒక పెంట్ హౌస్ ఉందని, దీనిని 2010లో 2.4 మిలియన్లకు కొనుగోలు చేశారని తెలుస్తోంది. దీనితో పాటు, అతను ఒకే భవనంలో మూడు లగ్జరీ కాండోలను కలిగి ఉన్నాడని మీడియా కథనాల ద్వారా తెలుస్తోంది. ఈ లగ్జరీ కాండోలలో రెండు తన కుమార్తెతో కలిసి కొనుగోలు చేశాడు. దీనికి తోడు, అతను ఫ్రాన్స్‌లోని లే గ్రాండే జార్డిన్ ఎస్టేట్‌ను కలిగి ఉన్నాడు, ఇది కేన్స్ సమీపంలోని సెయింట్-మార్గరైట్ ద్వీపంలో ఉంది.

**విజయ్ మాల్యా ప్రస్తుతం కలిగి ఉన్న కొన్ని ఆస్తులు:**

లండన్‌లోని 19వ శతాబ్దపు, చాలా ప్రతిష్టాత్మకమైన భవనం అయిన కార్న్‌వాల్ టెర్రస్‌లోని 18, 19 ప్లాట్లలో ఆస్తులు. బ్రిటన్‌లోని హెర్ట్‌ఫోర్డ్‌షైర్‌లో లేడీవాక్ మాన్షన్. ముంబైలోని నేపియన్ సీ రోడ్‌లోని ఒక బంగ్లా బెంగళూరులోని కింగ్‌ఫిషర్ టవర్‌లోని ఒక పెంట్ హౌస్ అమెరికాలోని కాలిఫోర్నియాలో ఒక భవనం అమెరికాలోని న్యూయార్క్‌లోని ట్రంప్ ప్లాజా పెంట్‌హౌస్

# విద్యార్థులకు నూతన విద్యా సంవత్సరానికి ఉత్సాహపూరిత స్వాగతం



కుత్బుల్లాపూర్:(**మరో ఉదయం**) :జెడ్.పి.హెచ్.ఎస్ కుత్బుల్లాపూర్ పాఠశాలలో నూతన విద్యా సంవత్సరాన్ని పురస్కరించుకుని గురువారం విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు కమల్ సింగ్ సాదరంగా స్వాగతం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జీడిమెట్ల పోలీస్ స్టేషన్ సీఐ మల్లేశం విచ్చేసి, విద్యార్థులకు పెన్నులు అందజేసి, స్వాగతం పలుకుతూ వారి ఉత్తమ భవిష్యత్తు కోరి అభినందనలు తెలిపారు. ప్రార్థన సమయంలో, విద్యార్థులకు పలు నియమాలు, సూచనలు అందించారు. అనంతరం జిహెచ్ఎం కమల్ సింగ్ అధ్యక్షతన ఉపాధ్యాయులకు స్టాఫ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల సంఖ్యను ఆధారంగా తీసుకుని సెక్షన్ల ఏర్పాటు చేయాలని సూచించారు. మధ్యాహ్న భోజన నిర్వహణపై ప్రత్యేకంగా నిఘా పెట్టాలని, ప్రతి చిన్న విషయాన్ని సీరియస్‌గా పరిగణించాలని, నిర్లక్ష్యం వహించరాదన్నారు. అడ్మిషన్లు, నోట్ బుక్స్, టెక్స్ట్ బుక్స్ పంపిణీ తక్షణమే ప్రారంభించాలన్నారు. పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్ సేవలు అత్యవసరం అని తెలిపారు. దానితో పాటు విద్యార్థులలో క్రమశిక్షణ పెంపొందించే బాధ్యతను పీడీ చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధి కోసం పలు కార్యక్రమాలను



చేపట్టాలని, విద్యార్థుల శ్రేయస్సు కోసం అందరూ సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు.

**జెడ్.పి.హెచ్.ఎస్ కుత్బుల్లాపూర్ లో అడ్మిషన్స్ జాతర**



జెడ్.పి.హెచ్.ఎస్ కుత్బుల్లాపూర్ లో అడ్మిషన్స్ జాతర కొనసాగుతుందని, విద్యార్థుల భవిష్యత్ కు బలమైన పునాదులు ఇక్కడేనని నమ్మిన తల్లిదండ్రులు, విద్యార్థులు ఉత్సాహంగా హాజరై తమ వివరాలను సమర్పిస్తున్నారని ప్రధానోపాధ్యాయులు కమల్ సింగ్ అన్నారు. అడ్మిషన్ ప్రక్రియను కొండయ్య, శ్రీరాములు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని అన్నారు. మన పిల్లల భవిష్యత్తు కోసం ఇది ఒక గొప్ప ఆరంభం అని అన్నారు.

# గుడ్‌న్యూస్.. ఈ మారుతి కారుపై డిస్కౌంట్ ఆఫర్.. జూన్ 30 వరకే అవకాశం!











మారుతి సుజుకి తన ఇతర ప్రీమియం కార్లలోని అనేక ఉత్తమ ఫీచర్స్‌ను 6లో అందించింది. ఇది దీనిని హైటెక్, ఫంక్షనల్ గా చేస్తుంది. దీనికి 360-డిగ్రీ కెమెరా ఉంది. ఇది ఇరుకైన ప్రదేశాలలో పార్కింగ్, డ్రైవింగ్‌ను సులభతరం చేస్తుంది.. మారుతి సుజుకి జూన్ నెలకు తన కస్టమర్ల కోసం ప్రత్యేక ఆఫర్‌ను ప్రకటించింది. ఈసారి కంపెనీ ప్రీమియం 6-సీటర్ పై ఆకర్షణీయమైన డిస్కౌంట్లను అందిస్తున్నారు. ఈ నెలలో నెక్సా పోర్ట్‌ఫోలియోలో చేర్చిన 6 కొనుగోలుపై వినియోగదారులు రూ.25,000 వరకు ప్రయోజనం పొందవచ్చు.మారుతి సుజుకి జూన్ నెలకు తన కస్టమర్ల కోసం ప్రత్యేక ఆఫర్‌ను ప్రకటించింది. ఈసారి కంపెనీ ప్రీమియం 6-సీటర్ 6 పై ఆకర్షణీయమైన డిస్కౌంట్లను అందిస్తున్నారు. ఈ నెలలో నెక్సా పోర్ట్‌ఫోలియోలో చేర్చిన6 కొనుగోలుపై వినియోగదారులు రూ.25,000 వరకు ప్రయోజనం పొందవచ్చు. ఈ డిస్కౌంట్ ఎక్స్ఛేంజ్ బోనస్ రూపంలో ఉంటుంది. ఇది అన్ని వేరియంట్లపై వర్తిస్తుంది. అయితే ప్రస్తుతం ఈ కారుపై క్యాష్ డిస్కౌంట్, కార్పొరేట్ స్కీమ్ లేదా కన్స్యూమర్ ఆఫర్ అందుబాటులో లేవు. దీని ధర గురించి మాట్లాడుకుంటే, 6 ప్రారంభ ఎక్స్-షోరూమ్ ధర రూ. 11.84 లక్షలు.


ఈ డిస్కౌంట్ ఎక్స్ఛేంజ్ బోనస్ రూపంలో ఉంటుంది. ఇది అన్ని వేరియంట్లపై వర్తిస్తుంది. అయితే ప్రస్తుతం ఈ కారుపై క్యాష్ డిస్కౌంట్, కార్పొరేట్ స్కీమ్ లేదా కన్స్యూమర్ ఆఫర్ అందుబాటులో లేవు. దీని ధర గురించి మాట్లాడుకుంటే, 6 ప్రారంభ ఎక్స్-షోరూమ్ ధర రూ. 11.84 లక్షలు. మారుతి 6 శక్తివంతమైన పనితీరు కోసం తాజా 1.5-లీటర్ డ్యూయల్ జెట్ పెట్రోల్ ఇంజిన్‌తో అమర్చబడి ఉంది. ఇది మెరుగైన మైలేజ్, సున్నితమైన డ్రైవింగ్ అనుభవాన్ని అందిస్తుంది. ఈ ఇంజిన్ గరిష్టంగా 114 శక్తిని, 137 టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది.మారుతి 6 శక్తివంతమైన పనితీరు కోసం తాజా 1.5-లీటర్ డ్యూయల్ జెట్ పెట్రోల్ ఇంజిన్‌తో అమర్చబడి ఉంది. ఇది మెరుగైన మైలేజ్, సున్నితమైన డ్రైవింగ్ అనుభవాన్ని అందిస్తుంది. ఈ ఇంజిన్ గరిష్టంగా 114 శక్తిని, 137 టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఇది 5-స్పీడ్ మాన్యువల్ గేర్‌బాక్స్‌తో పాటు ప్యాడిల్ షిఫ్టర్‌లతో కూడిన 6-స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్‌ను పొందుతుంది. ఈ ప్రీమియం జీటా, ఆల్ఫా, ఆల్ఫా ం వంటి ట్రిమ్‌లలో లభిస్తుంది. ఇది 5-స్పీడ్ మాన్యువల్ గేర్‌బాక్స్‌తో పాటు ప్యాడిల్ షిఫ్టర్‌లతో కూడిన 6-స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్‌ను పొందుతుంది. ఈ ప్రీమియం జీటా, ఆల్ఫా, ఆల్ఫా ం వంటి ట్రిమ్‌లలో లభిస్తుంది. మారుతి సుజుకి తన ఇతర ప్రీమియం కార్లలోని అనేక ఉత్తమ ఫీచర్స్‌ను 6లో అందించింది. ఇది దీనిని హైటెక్, ఫంక్షనల్ గా చేస్తుంది. దీనికి 360-డిగ్రీ కెమెరా ఉంది. ఇది ఇరుకైన ప్రదేశాలలో పార్కింగ్, డ్రైవింగ్‌ను సులభతరం చేస్తుంది. దీనితో పాటు, కారులో 7-అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్ ఉంది. ఇది కి మద్దతు ఇస్తుంది. మారుతి సుజుకి తన ఇతర ప్రీమియం కార్లలోని అనేక ఉత్తమ ఫీచర్స్‌ను 6లో అందించింది. ఇది దీనిని హైటెక్, ఫంక్షనల్ గా చేస్తుంది. దీనికి 360-డిగ్రీ కెమెరా ఉంది. ఇది ఇరుకైన ప్రదేశాలలో పార్కింగ్, డ్రైవింగ్‌ను సులభతరం చేస్తుంది. దీనితో పాటు, కారులో 7-అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్ ఉంది. ఇది కి మద్దతు ఇస్తుంది.

# ఓలా ఈవీ బైక్‌పై మతిపోయే ఆఫర్.. అదేంటో తెలుసుకోవాల్సిందే..!



భారతదేశంలో ఎలక్ట్రిక్ వెహికల్స్ డిమాండ్ రోజురోజుకూ పెరుగుతుంది. ముఖ్యంగా ఈవీ స్కూటర్లను ప్రజలు ఎక్కువగా ఆదరిస్తున్నారు. అయితే క్రమేపి బైక్ లవర్స్ కూడా ఈవీ వైపు ఆసక్తి చూపుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రముఖ కంపెనీ ఓలా రోడ్ స్టర్ పేరుతో ఈవీ బైక్‌ను లాంచ్ చేసింది. తాజాగా ఆ బైక్‌పై నమ్మశక్యం కానీ ఆఫర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ప్రముఖ ఈవీ కంపెనీ ఓలా ఎలక్ట్రిక్ తన రోడ్‌స్టర్ ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్ రూ.10,000 విలువైన ప్రయోజనాలను అందిస్తున్నట్లు ప్రకటించింది . ఈ ఆఫర్‌లో కంపెనీ బ్యాటరీ ప్యాక్ కోసం ఉచిత ఎక్స్‌టెండెడ్ వారెంటీ, ఫ్రీ మూవ్ ఓఎస్ ప్లస్‌తో పాటు అవసరమైన ఫ్రీ మెయింటెనెన్స్ సేవలను అందిస్తోంది. ఈ ఆఫర్ మొదటి 5,000 మంది కస్టమర్లకు మాత్రమే వర్తిస్తుందని షరతు పెట్టింది. ఓలా రోడ్‌స్టర్ ఎక్స్ కోసం 'ఎసెన్షియల్ కేర్' ప్యాకేజీలో మోటార్ సైకిల్ భద్రత, గరిష్ట పనితీరును నిర్ధారించడానికి కీలకమైన భాగాలను కవర్ చేసే 18 పాయింట్ల తనిఖీ ఉంటుంది. ఈ సర్వీసింగ్ ద్వారా బ్రేక్లు, టైర్లు, యాక్సిల్ మరిన్ని వంటి కీలక భాగాలను చెక్ చేస్తారు. అదనంగా రియల్ ప్రొడెక్ట్ వినియోగానికి హామీ ఇస్తుంది. అలాగే సర్టిఫైడ్ నిపుణుల నైపుణ్యం ద్వారా మద్దతు ఇస్తుంది. ఓలా రోడ్‌స్టర్ ఎక్స్ అన్ని వేరియంట్లలో 4.3 అంగుళాల ఎల్‌సీడీ ఇన్స్ట్రుమెంట్ డిస్ ప్లేతో ఆకట్టుకుంటుంది. బ్లూటూత్ కనెక్టివిటీ, టర్న్-బై-టర్న్ నావిగేషన్, రివర్స్ మోడ్, క్రూయిజ్ కంట్రోల్ వంటి కీలకమైన ఫీచర్లను ఈ స్క్రీన్ ద్వారా పొందవచ్చు. అందువవల్ల రోజువారీ రైడింగ్ అనుభవాన్ని మెరుగుపరుస్తుంది. భద్రత, సాంకేతికత పరంగా, ఓలా ప్రతి మోడల్ బ్రేక్-బై-వైర్ టెక్నాలజీ మరియు టైర్ ప్రెజర్ మానిటరింగ్ సిస్టమ్ కూడా అందుబాటులో ఉంటుంది. రోడ్ల స్టర్ ఎక్స్ సమతుల్య ప్రయాణం కోసం టెలిస్కోపిక్ ఫ్రంట్ ఫోర్క్, డ్యూయల్ రియర్ షాక్ అబ్జార్బర్లతో ఆకట్టుకుంటుంది. ఓలా రోడ్‌స్టర్ ఎక్స్‌ను మూడు బ్యాటరీ శక్తితో నడిచే వేరియంట్లలో అందుబాటులో ఉన్నాయి. అన్నీ ఒకే 7 కేడబ్ల్యూ మిడ్-మౌంటెడ్ మోటారుతో మద్దతు ఇస్తుంది. బేస్ వేరియంట్ (2.5 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ) రూ.74,999 ధరతో వస్తుంది. అలాగే ఈ బైక్‌ను ఓ సారి ఫుల్‌గా చార్జ్ చేస్తే 140 కి.మీ మైలేజ్ ఇస్తుంది. మిడ్-వేరియంట్ 3.5 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీతో అందుబాటులో ఉంటుంది. ఈ బైక్ ధర రూ. 84,999గా ఉంటే 196 కి.మీ.ల మైలేజ్ ఇస్తుంది. టాప్ వేరియంట్ 4.5 కడబ్ల్యూహెచ్ బ్యాటరీతో అందుబాటులో ఉంటుంది. ఈ ప్రీమియం మోడల్ ధర రూ.94,999గా ఉంది. అలాగే ఈ బైక్ 252 కి.మీ. మైలేజ్ అందిస్తుంది.


# ఔషధానికి ఏఐ దన్ను




లైఫ్‌సైన్సెస్ రంగంలోనూ కృత్రిమ మేధస్సు (ఏఐ) శరవేగంగా విస్తరిస్తోంది. మారుతున్న జీవనశైలికి అనుగుణంగా పొంచి ఉన్న ప్రాణాంతక వ్యాధులను జన్యు శాస్త్రం సాయంతో నిర్మూలించే అధ్యయనంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ కీలకంగా మారుతున్నదిప్పుడు. జెనోమిక్స్ ఆధారంగా పర్సనలైజ్డ్ మెడిసిన్ ఆవిష్కరణలో దూసుకుపోతున్న హైదరాబాదీ ఏఐ-ఆధారిత జీనీపవరెక్స్.. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొంది, సింగపూర్ కేంద్రంగా పనిచేస్తున్న ఎంజీఐ టెక్ కంపెనీ లిమిటెడ్‌కు కీలక భాగస్వామిగా మారింది. ఈ రెండు సంస్థల మధ్య కుదిరిన ఒప్పందంతో జన్యుశాస్త్ర అధ్యయనంలో ఎన్నో అంతు చిక్కని, సుదీర్ఘకాలంగా వేధించే మొండి వ్యాధులకు కూడా సులభమైన రీతిలో కచ్చితత్వంతో పనిచేసే మందులను తయారు చేసే వీలుంటుంది. అత్యాధునిక సీక్వెన్సింగ్, ఏఐ ఆధారిత విశ్లేషణ, ప్రెడిక్టివ్ హెల్త్‌కేర్, ప్రెసిషన్ మెడిసిన్, దీర్ఘకాలిక వ్యాధులపై అధ్యయనంలో ఈ సంస్థల భాగస్వామ్యం కీలక మలుపు కానుంది.అత్యంత ప్రభావవంతంగా పనిచేసే పర్సనలైజ్డ్ మెడిసిన్ తయారీ, క్లినికల్ గ్రేడ్ జన్యు సేవలు, జన్యు శాస్త్రం, బయో ఇన్ఫర్మేటిక్స్ వంటి అంశాల్లో ఈ కంపెనీలు ప్రపంచవ్యాప్తంగా సేవలు అందించనున్నాయి. ఏఐ ఆధారిత డేటా, సీక్వెన్ ప్లాట్‌ఫారంలను కలిగిన ఎంజీఐతో కలిసి పనిచేయడంలో జన్యుశాస్త్రంతో కూడిన వ్యక్తిగత వైద్య సేవల్లో గేమ్ ఛేంజర్‌గా మారుతుందని జీనీపవరెక్స్ వ్యవస్థాపకులు డా. కళ్యాణ్ రామ్ ఉప్పులూరి తెలిపారు. ఎంజీఐ వద్ద ఉన్న అత్యంత బలమైన సీక్వెన్సింగ్ ఫ్లాట్‌ఫారంలను తమవద్ద ఉన్న ఏఐ ఆధారిత టెక్నాలజీతో సమ్మిళతం చేయనున్నట్టు చెప్పారు. దీంతో మరింత కచ్చితత్వంతో, లోతైన వివరణాత్మక ఫలితాలను పొందడానికి వీలుంటుందని, దీంతో సకాలంలో ఆరోగ్య సంరక్షణకు నివారణ పరిష్కారాలను పొందవచ్చని జీనీపవరెక్స్ ఎండీ డా. హిమ జ్యోతి చల్లా పేర్కొన్నారు. అనంతరం ఎంజీఐ టెక్ కంపెనీ ఆసియా-పసిఫిక్ జీఎం రాయ్ టాన్ మాట్లాడుతూ.. 'పర్సనలైజ్డ్ మెడిసిన్‌లో వైద్య సేవలు అందించడంలో ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం కీలకపాత్రను పోషించనుంది. జీనీపవరెక్స్ వద్ద ఉన్న వినూత్న ఏఐ ఆధారిత విశ్లేషణలతో అధునాతన జన్యు సాంకేతికతలను అనుసంధానం చేయడం వలన ఊహించని స్థాయిలో సత్ఫలితాలు పొందే వీలుంటుంది' అన్నారు. అంతర్జాతీయ స్థాయికి.. హైదరాబాద్‌కు చెందిన జీనీపవరెక్స్ దేశవ్యాప్తంగా ఏఐ ఆధారిత జెనోమిక్ హెల్త్‌కేర్ సేవలను అందిస్తోంది. నాన్-కమ్యూనికెబుల్ వ్యాధుల నివారణకు అవసరమైన వైద్య సేవలను అందించడంలో జీనీపవరెక్స్ ప్రసిద్ధి చెందింది. గుండె సంబంధిత వ్యాధులు, డయాబెటిస్, వంశపారంపర్యంగా వచ్చే క్యాన్సర్లు, ఫార్మాకో జెనోమిక్స్, దీర్ఘకాలిక, జీవనశైలి సంబంధిత వ్యాధుల స్థితిగతులను అత్యంత కచ్చితత్వంతో అంచనా వేస్తూ అధునాతన వైద్యానికి అవసరమైన టెక్నాలజీని అందిస్తోంది. అదేవిధంగా సింగపూర్ కేంద్రంగా 6 ఖండాల్లో విస్తరించిన ఎంజీఐ టెక్ కంపెనీ లిమిటెడ్ సంస్థ.. లైఫ్‌సైన్స్ ఆర్‌అండ్‌డీ అంశాల్లో అగ్రగామిగా ఎదిగింది. అత్యంత సమర్థవంతమైన క్లినికల్ గ్రేడ్ జీన్ సీక్వెన్సర్లను స్వతంత్రంగా అభివృద్ధి చేసి, భారీగా ఉత్పత్తి చేయగల కొన్ని సంస్థలలో ఎంజీఐ ఒకటి. కాగా, జన్యుశాస్త్ర పరిశోధనలో ఈ రెండు సంస్థల కలయికతో హైదరాబాద్‌కు చెందిన జీనీపవరెక్స్ అంతర్జాతీయ స్థాయిలో జన్యు సంబంధిత సేవలను అందించే సంస్థగా నిలవనుంది.

# నిర్జలీకరణ సమస్యతో ఇబ్బంది పడుతున్నారా..
# వెంటనే ఈ అలవాట్లకు గుడ్ బై చెప్పండి..






చాలా సార్లు మనం తినే ఆహారం పట్ల శ్రద్ధ చూపము. దీనివల్ల శరీరం నిర్జలీకరణ సమస్య బారిన పడుతుంది. ఈ సమయంలో తలతిరుగడం, బలహీనత వంటి సమస్యలను ఎదుర్కోవలసి వస్తుంది. ఇది ఎక్కువగా శరీరంలో నీటి కొరత ఏర్పడినప్పుడు జరుగుతుంది. కనుక శరీరంలో నిర్జలీకరణ సమస్య రాకుండా ఉండటానికి పొరపాటున కూడా కొన్ని రకాల ఆహార పదార్థాలను తినొద్దు. ఎందకంటే కొన్నిరకాల ఆహార పదార్థాలను ఎందుకు తినొద్దో తెలుసుకుందాం. వేసవి కాలంలో మాత్రమే కాదు ఒకొక్కసారి వివిధ కారణాల వలన శరీరంలో నీటి లోపం ఏర్పడడం సర్వసాధారణం. వేసవిలో చెమట ద్వారా శరీరం నుంచి నీరు బయటకు విసర్జింపబడుతుందని సీనియర్ వైద్యుడు డాక్టర్ కమల్‌జిత్ సింగ్ క్లైంత్ అన్నారు. శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడానికి తగినంత నీరు అవసరం. అయితే శరీరంలో నీటి కొరత ఏర్పడినప్పుడు నిర్జలీకరణ ప్రమాదం పెరుగుతుంది. అయితే శరీరంలో నీటి లోపం కలిగించే కొన్ని ఆహార పదార్థాలు ఉన్నాయని మీకు తెలుసా? వీటిని వేసవి కాలంలో మాత్రమే కాదు.. ఏ కాలంలోనైనా సరే ఈ ఆహార పదార్థాలను అధిక మొత్తంలో తిన్నా.. తాగినా అనేక ఇబ్బందులను ఎదుర్కొనాల్సి ఉంటుంది. వేసవి కాలంలో మాత్రమే కాదు ఒకొక్కసారి వివిధ కారణాల వలన శరీరంలో నీటి లోపం ఏర్పడడం సర్వసాధారణం. వేసవిలో చెమట ద్వారా శరీరం నుంచి నీరు బయటకు విసర్జింపబడుతుందని సీనియర్ వైద్యుడు డాక్టర్ కమల్‌జిత్ సింగ్ క్లైంత్ అన్నారు. శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడానికి తగినంత నీరు అవసరం. అయితే శరీరంలో నీటి కొరత ఏర్పడినప్పుడు నిర్జలీకరణ ప్రమాదం పెరుగుతుంది. అయితే శరీరంలో నీటి లోపం కలిగించే కొన్ని ఆహార పదార్థాలు ఉన్నాయని మీకు తెలుసా? వీటిని వేసవి కాలంలో మాత్రమే కాదు.. ఏ కాలంలోనైనా సరే ఈ ఆహార పదార్థాలను అధిక మొత్తంలో తిన్నా.. తాగినా అనేక ఇబ్బందులను ఎదుర్కొనాల్సి ఉంటుంది.

వేసవిలో కారంగా ఉండే ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలి. ఎందుకంటే వాటిలో అదనపు నూనె ఉండటం వల్ల పదే పదే దాహం వేస్తుంది . కాప్సైసిన్ కూడా కారంలో ఉండే పదార్థాలలో ఉంటుంది. ఇది ఆరోగ్యానికి హానికరం. ఇది మీకు డీహైడ్రేషన్‌కు కారణమవుతుంది. వేసవిలో కారంగా ఉండే ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలి. ఎందుకంటే వాటిలో అదనపు నూనె ఉండటం వల్ల పదే పదే దాహం వేస్తుంది . కాప్సైసిన్ కూడా కారంలో ఉండే పదార్థాలలో ఉంటుంది. ఇది ఆరోగ్యానికి హానికరం. ఇది మీకు డీహైడ్రేషన్‌కు కారణమవుతుంది.

వాస్తవానికి డ్రై ఫ్రూట్స్ ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరం. అయినప్పటికీ వేసవిలో లేదా ఇతర సమయాల్లో కూడా అధిక మొత్తంలో తీసుకోవద్దు. ఎందుకంటే వీటి స్వభావంచాలా వేడిగా ఉంటుంది, దీని కారణంగా శరీర ఉష్ణోగ్రత పెరుగుతుంది . శరీరంలో నీటి కొరత ఏర్పడుతుంది. వాస్తవానికి డ్రై ఫ్రూట్స్ ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరం. అయినప్పటికీ వేసవిలో లేదా ఇతర సమయాల్లో కూడా అధిక మొత్తంలో తీసుకోవద్దు. ఎందుకంటే వీటి స్వభావంచాలా వేడిగా ఉంటుంది, దీని కారణంగా శరీర ఉష్ణోగ్రత పెరుగుతుంది . శరీరంలో నీటి కొరత ఏర్పడుతుంది.

చాలా మంది కాఫీని ఇష్టపడతారు ఎందుకంటే ఇది అలసట ,బద్ధకాన్ని తొలగించడంలో సహాయపడుతుంది. తక్షణ శక్తిని ఇస్తుంది. అయితే ఈ కాఫీని ఎక్కువగా తాగడం వలన శరీరంలో నిర్జలీకరణం ఏర్పడుతుంది. శరీర ఉష్ణోగ్రత కూడా పెరుగుతుంది. అజీర్ణ సమస్యకు కూడా కారణమవుతుంది. చాలా మంది కాఫీని ఇష్టపడతారు ఎందుకంటే ఇది అలసట ,బద్ధకాన్ని తొలగించడంలో సహాయపడుతుంది. తక్షణ శక్తిని ఇస్తుంది. అయితే ఈ కాఫీని ఎక్కువగా తాగడం వలన శరీరంలో నిర్జలీకరణం ఏర్పడుతుంది. శరీర ఉష్ణోగ్రత కూడా పెరుగుతుంది. అజీర్ణ సమస్యకు కూడా కారణమవుతుంది.



కొంత మంది దాహార్తిని తీర్చుకునేందుకు వేసవి కాలంలో అధిక మొత్తంలో శీతల పానీయాలు తీసుకుంటారు ఎందుకంటే ఈ శీతల పానీయాలు శరీరాన్ని చల్లబరుస్తాయి. అయితే వాటిలో చాలా చక్కెర ఉంటుంది. అందువలన ఈ శీతల పానీయాలను ఎంత తాగినా దాహం కలుగుతూనే ఉంటుంది. అంతేకాదు వీటిని తాగడం వలన శరీరంలో నీటి కొరత ఏర్పడుతుంది. కొంత మంది దాహార్తిని తీర్చుకునేందుకు వేసవి కాలంలో అధిక మొత్తంలో శీతల పానీయాలు తీసుకుంటారు ఎందుకంటే ఈ శీతల పానీయాలు శరీరాన్ని చల్లబరుస్తాయి. అయితే వాటిలో చాలా చక్కెర ఉంటుంది. అందువలన ఈ శీతల పానీయాలను ఎంత తాగినా దాహం కలుగుతూనే ఉంటుంది. అంతేకాదు వీటిని తాగడం వలన శరీరంలో నీటి కొరత ఏర్పడుతుంది.

బర్గర్లు, సమోసాలు , ఫ్రెంచ్ ఫ్రైస్ వంటి వేయించిన ఆహారాలు వేసవిలో తినకూడదు. ఎందుకంటే ఇవి నూనె అధికంగా ఉండే ఆహారాలు. అంతేకాదు వీటిల్లో అధిక ఉప్పు కంటెంట్ కలిగి ఉంటుంది. దీని కారణంగా బర్గర్లు, సమోసాలు , ఫ్రెంచ్ ఫ్రైస్ వంటి ఆహార పదార్ధాలను తినడం వలన నిర్జలీకరణ సమస్యను పెంచుతాయి. బర్గర్లు, సమోసాలు , ఫ్రెంచ్ ఫ్రైస్ వంటి వేయించిన ఆహారాలు వేసవిలో తినకూడదు. ఎందుకంటే ఇవి నూనె అధికంగా ఉండే ఆహారాలు. అంతేకాదు వీటిల్లో అధిక ఉప్పు కంటెంట్ కలిగి ఉంటుంది. దీని కారణంగా బర్గర్లు, సమోసాలు , ఫ్రెంచ్ ఫ్రైస్ వంటి ఆహార పదార్ధాలను తినడం వలన నిర్జలీకరణ సమస్యను పెంచుతాయి.

## ఈ తప్పులు చేస్తున్నారా..? అయితే, మీ ఎముకలు గుల్లయినట్లే.. ఇక ముందు కష్టమే..

ఎముకలను జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం.. ఎముకలు బలహీనంగా ఉన్నప్పుడు, అనేక వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. చిన్న చిన్న అలవాట్లు మీ ఎముకలను బలహీనంగా మారుస్తాయి.. దీంతోపాటు పలు సమస్యలు కూడా వస్తాయి.. అటువంటి పరిస్థితిలో, ఎముకలు బలహీనంగా మారితే ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయి..? మీ ఎముకలను ఎలా బలంగా ఉంచుకోవాలి..? అనే విషయాలను తెలుసుకోండి.. ఎముకలు మన శరీరానికి ముఖ్యమైన ఆధారము.. దృఢంగా ఉండే ఎముకలు శరీరానికి నిర్మాణం, మద్దతు, చలనశీలతను అందిస్తాయి.. శరీరంలోని ఇతర అవయవాలను రక్షిస్తాయి.. అందుకే మన ఆరోగ్యానికి నిజమైన ఆధారం మన ఎముకలే. బలమైన ఎముకలు మనల్ని ఎక్కువ కాలం చురుగ్గా ఆరోగ్యంగా ఉంచుతాయి.. కానీ నేటి బిజీ జీవితం, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, తప్పుడు అలవాట్ల కారణంగా, ఎముకలు మరింత బలహీనంగా మారుతున్నాయి. అది పెరిగే వరకు మనం సమస్యను విస్మరిస్తాము. అటువంటి పరిస్థితిలో, ఎముక బలహీనతను గుర్తించడం %-% తప్పులను నివారించడం చాలా ముఖ్యం.. ఎముకలు బలహీనపడటానికి గల కారణాలు ఏమిటి..? దాని లక్షణాలు ఏమిటి..? నిపుణులు ఏం చెబుతున్నారు.. ఈ వివరాలను తెలుసుకుందాం. ఎముకలు బలహీనపడటానికి అనేక కారణాలు ఉండవచ్చంటున్నారు ఆరోగ్య నిపుణులు..

### ఎముకలు బలహీనంగా మారడానికి కారణాలేమిటి?

సర్వోదయ ఆసుపత్రిలోని ఆర్థోపెడిక్ విభాగానికి చెందిన డాక్టర్ ఆంచల్ ఉప్పల్ మాట్లాడుతూ.. చాలా మందికి ఆరోగ్యం.. ఇతర అంశాల గురించి తెలుసు.. కానీ ఎముకల గురించి అంతగా పట్టించుకోరు.. చిన్న చిన్న తప్పుల వల్ల ఎముకలు బలహీనపడటం ప్రారంభిస్తాయి. ఎముకలు, కీళ్లలో నిరంతరం నొప్పి ఉంటే, అది అనేక సమస్యలకు సంకేతం కావచ్చు. కాల్షియం విటమిన్ డి లోపం ఎముకలను బలోపేతం చేయడానికి ముఖ్యమైన పోషకాలు కాల్షియం, విటమిన్ డి. మీ ఆహారంలో పాలు, పెరుగు, జున్ను, ఆకుపచ్చ కూరగాయలు, బాదం వంటి ఆహారాలు లేకపోతే, మీ ఎముకలు క్రమంగా బలహీనపడటం ప్రారంభిస్తాయి. సూర్యరశ్మి లేకపోవడం వల్ల విటమిన్ డి లోపం సంభవిస్తుంది. దీని కారణంగా శరీరం కాల్షియంను సరిగ్గా గ్రహించలేకపోతుంది. జంక్ ఫుడ్ కూల్ డ్రింక్స్ ఎక్కువగా తీసుకోవడం ఈ రోజుల్లో పిల్లలు, పెద్దలలో జంక్ ఫుడ్ పట్ల క్రేజ్ బాగా పెరిగింది. శీతల పానీయాలలో ఫాస్పోరిక్ ఆమ్లం ఉంటుంది. ఇది శరీరంలో కాల్షియం లోపానికి కారణమవుతుంది. దీనితో పాటు, అధిక ఉప్పు, ప్రాసెస్ చేసిన ఆహారం కూడా ఎముకలకు శత్రువులుగా మారుతాయి. శారీరక శ్రమ లేకపోవడం ఢిల్లీలోని ఆర్ఎంఎల్ హాస్పిటల్‌లోని మెడిసిన్ విభాగానికి చెందిన డాక్టర్ పులీన్ కుమార్ వివరిస్తూ.. రోజంతా కూర్చునే లేదా చాలా తక్కువగా కదిలే వ్యక్తుల ఎముకలు ప్రభావితమవుతాయి. వ్యాయామం చేయడం లేదా నడవడం ద్వారా ఎముకలు బలంగా మారుతాయి. ముఖ్యంగా వెయిట్ లిఫ్టింగ్ వ్యాయామాలు ఎముకలను బలోపేతం చేయడంలో సహాయపడతాయి. సోమరి జీవితాన్ని గడిపే వ్యక్తులకు ఆస్టియోపోరోసిస్ (ఎముకలు బలహీనపడటం) ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ధూమపానం మద్యపాన వ్యసనం ధూమపానం మద్యం సేవించడం ఊపిరితిత్తులు, కాలేయానికి మాత్రమే కాకుండా, ఎముకలకు కూడా ప్రమాదకరం. ధూమపానం ఎముక కణాలను బలహీనపరుస్తుంది. ఎముక సాంద్రతను తగ్గిస్తుంది. మరోవైపు,



మద్యం శరీరంలోని పోషకాల శోషణను ప్రభావితం చేస్తుంది. వయస్సు హార్మోన్లలో మార్పులు స్త్రీలలో రుతువిరతి తర్వాత ఎముక బలహీనత ఒక సాధారణ సమస్య. వయస్సు పెరిగే కొద్దీ శరీరంలో హార్మోన్ల మార్పులు సంభవిస్తాయి. దీని వలన ఎముకల సాంద్రత తగ్గుతుంది. పురుషులలో కూడా, వయస్సు పెరిగే కొద్దీ ఎముకలు బలహీనపడటం ప్రారంభమవుతుంది. ఎముకలు బలహీనపడటం లక్షణాలు ఏమిటి? ఎటువంటి కారణం లేకుండా కీళ్లలో నొప్పి, వీపు లేదా నడుములో నిరంతరం నొప్పి, ఎత్తు క్రమంగా తగ్గడం, చిన్న గాయాలలో కూడా ఎముకలు విరగడం, త్వరగా అలసిపోయినట్లు అనిపించడం, శరీరం వంగిపోయినట్లు అనిపించడం వంటివి ఉంటాయని డాక్టర్ ఆంచల్ ఉప్పల్ తెలిపారు.. ఎముకలను బలోపేతం చేయడానికి మార్గాలు ప్రతిరోజూ కనీసం 15-20 నిమిషాలు ఎండలో కూర్చోండి. కాల్షియం విటమిన్ డి అధికంగా ఉండే ఆహారాన్ని తినండి రోజులో కొద్దిసేపు నడవండి లేదా తేలికపాటి వ్యాయామం చేయండి. ధూమపానం మద్యం నుండి దూరంగా ఉండండి మీ వైద్యుడు సూచించిన విధంగా ఎముక సాంద్రత పరీక్షలను క్రమానుగతంగా చేయించుకోండి.

# నల్లగా ఉన్నాయని తీసిపారేయకండి..
# సర్వరోగ నివారిణి.. లాభాలు తెలిస్తే అస్సలు వదిలిపెట్టరు..



ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే పిప్పళ్లను సూపర్ ఫుడ్‌గా పేర్కొంటారు.. ఆయుర్వేదంలో పిప్పళ్లను అనేక రోగాలకు దివ్యౌషధంగా ఉపయోగిస్తుంటారు. అస్తమా, బ్రోన్కైటిస్, శ్వాసకోశ సమస్యలతో బాధపడేవారిపై పిప్పలి అద్భుతమైన ప్రభావాన్ని చూపుతుంది. ఇది కఫం, శ్లేష్మాన్ని తొలగించడంలో సహాయపడుతుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. వంటగదిలో మన ఆరోగ్యానికి సంబంధించిన అనేక ఔషధ సుగంధ ద్రవ్యాలు దాగి ఉన్నాయి.. అలాంటి ఒక ఔషధ నిధి పిప్పలి (పిప్పళ్లు)).. ఇది ఎన్నో ఆరోగ్య సమస్యలను నివారించడంలో ప్రయోజనకరంగా ఉండే అద్భుతమైన ఆయుర్వేద ఔషధం అని నిపుణులు చెబుతున్నారు. పిప్పలి.. దీన్ని మనం తెలుగులో పిప్పళ్లు అని కూడా పిలుస్తాం.. ఇంకా పిప్పళ్లని ఆంగ్లంలో లాంగ్ పెప్పర్ అంటారు.. ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే పిప్పళ్లను సూపర్ ఫుడ్‌గా పేర్కొంటారు.. ఆయుర్వేదంలో పిప్పళ్లను అనేక రోగాలకు దివ్యౌషధంగా ఉపయోగిస్తుంటారు. అస్తమా, బ్రోన్కైటిస్, శ్వాసకోశ సమస్యలతో బాధపడేవారిపై పిప్పలి అద్భుతమైన ప్రభావాన్ని చూపుతుంది. ఇది కఫం, శ్లేష్మాన్ని తొలగించడంలో సహాయపడుతుంది. దీనికి శోథ నిరోధక లక్షణాలు ఉన్నందున, ఇది నొప్పి నివారిణిగా పనిచేస్తుంది.. కీళ్ల నొప్పులు, వాపులను తగ్గించడంలో సహాయపడుతుంది. పిప్పళ్లను చరక సంహితలో ఒక ముఖ్యమైన ఔషధంగా వర్ణించారు.. దీనిని అనేక వ్యాధులలో ఉపయోగిస్తారు.

### పిప్పలి ప్రయోజనాలు

పిప్పళ్లు దగ్గు, శ్వాసకోశ వ్యాధులు, జీర్ణ సంబంధిత సమస్యలకు ముఖ్యంగా ప్రయోజనకరంగా ఉంటాయి.. సుశ్రుత సంహితలో, దీనిని దహన్ ఉపకర్ణ అని పిలుస్తారు.. అంటే చర్మ సంబంధిత సమస్యలను తగ్గించడంలో సహాయపడే ఔషధం. వాస్తవానికి, ఇది రక్తాన్ని శుభ్రపరుస్తుంది.. మొటిమలు, మొటిమలు, దురద వంటి సమస్యలను తొలగిస్తుంది.

### సుగంధ ద్రవ్యంగా ఉపయోగిస్తారు

ఆయుర్వేదం ప్రకారం.. పిప్పళ్లు.. పైపెరేసి కుటుంబానికి చెందిన పుష్పించే తీగ, దీని పండ్ల కోసం పెంచుతారు. దీనిని సాధారణంగా ఎండబెట్టి సుగంధ ద్రవ్యంగా ఉపయోగిస్తారు. పొడవాటి మిరియాలు దాని దగ్గరి బంధువు పైపర్ నిగ్రమ్ కంటే రుచిగా ఉంటాయి.. కానీ తియ్యగా.. తక్కువ ఘాటుగా ఉంటాయి.. ఇది మనకు నలుపు, ఆకుపచ్చ, తెలుపు మిరియాలను ఇస్తుంది. ఇది జీవక్రియను పెంచడానికి సహాయపడుతుంది.. దాని శోథ నిరోధక లక్షణాల కారణంగా మంటను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది.

### గర్భిణీ స్త్రీలు దీనిని నివారించాలి..

దీనిని రోగనిరోధక శక్తిని పెంచేది అని కూడా అంటారు. ఇది జీర్ణవ్యవస్థ, శ్వాసకోశ వ్యవస్థను నియంత్రణలో ఉంచుతుంది. దీని స్వభావం వేడిగా ఉంటుంది.. అందుకే గర్భిణీ స్త్రీలు దీనిని నివారించాలని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు.. ఆయుర్వేదం ప్రకారం, పిప్పలి ఉబ్బసం, బ్రోన్కైటిస్, శ్వాసకోశ సమస్యలతో బాధపడేవారిపై విపరీతమైన ప్రభావాన్ని చూపుతుంది. ఇది కఫం శ్లేష్మం తొలగించడంలో సహాయపడుతుంది.

### ఎలా తినాలి?

పిప్పలి జీవక్రియను వేగవంతం చేస్తుంది. ఇది మూత్రపిండాల ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకుంటుంది.. మూత్ర వ్యాధులను కూడా నయం చేస్తుంది. సాధారణంగా, దీనిని చాలా వంటకాల్లో ఉపయోగిస్తారు. 1/4 నుంచి 1/2 టీస్పూన్ తేనె లేదా వేడి నీటితో తీసుకోవడం ప్రయోజనకరంగా ఉంటుంది.. అయితే.. దగ్గు జలుబు సమయంలో మింగడంలో ఇబ్బంది ఉంటే, నీటిలో వేసి మరిగించి త్రాగడం కూడా ప్రయోజనకరంగా ఉంటుందని చెబుతారు. ఇది కూడా సాధ్యం కాకపోతే, వైద్యుడి సలహా మేరకు, మీరు దానిని క్యాప్సూల్ టాబ్లెట్ రూపంలో ఉపయోగించవచ్చు.

## మీరు సూపరండి బాబూ.. 40 ఏళ్ల డాక్టర్.. 20 ఏళ్ల కుర్రాడిలా మారిపోయారు.. ఎలానో తెలుసా..



40 ఏళ్ల డాక్టర్.. 20 ఏళ్ల కుర్రాడిలా మారిపోయారు. లండన్ చెందిన ఆ డాక్టర్ మూడు కీలక సప్లిమెంట్ల సీక్రెట్‌ను రివీల్ చేసి హాట్‌టాపిక్ అయ్యారు. ఇంతకీ.. ఎవరా డాక్టర్?... కుర్రాడిలా మారిపోయేలా చేసిన ఆ మూడు కీలక సప్లిమెంట్లు ఏంటి?... డాక్టర్ ఏం చెప్పారు.. ఈ వివరాలను ఈ కథనంలో తెలుసుకోండి.. సాధారణంగా 41 ఏళ్లు వచ్చేసరికి చాలామంది మధ్య వయస్సుతో అలసటకు గురవుతుంటారు. కానీ.. ఇదిగో ఈ ఫొటోలోని మహమ్మద్ ఇనాయత్ అనే లండన్‌కు చెందిన ఓ ప్రైమరీ కేర్ డాక్టర్ మాత్రం అలాంటి అంచనాలను తారుమారు చేశారు. ప్రత్యేకమైన ఆహారం తీసుకుంటూ తన వయస్సును 24 ఏళ్లుగా మార్చుకుని ఆశ్చర్యానికి గురిచేస్తున్నారు. అతని ఒరిజినల్ ఏజ్ 41 ఏళ్లు కాగా.. దానిని 17 ఏళ్లు తగ్గించుకుని యంగ్ డైనమిక్‌గా ప్రచారంలోకి వచ్చారు. అయితే.. ఈ మార్పులకు కారణం మాత్రం తాను తీసుకునే ఆహారమేనంటూ ఫుడ్ సీక్రెట్‌ను రివీల్ చేశారు డాక్టర్ ఇనాయత్. కేవలం ఫుడ్‌తోపాటు.. రోజువారీ ఆరోగ్య పర్యవేక్షణ, వ్యక్తిగత జీవనశైలిలోనే మార్పులు చేసుకున్నట్లు తెలిపారు. డాక్టర్ ఇనాయత్ తన శరీరాన్ని ఏడేళ్లుగా ఒక డేటా ల్యాబ్‌గా మార్చుకున్నారు. ప్రత్యేక ఆహారం తీసుకోవడంతోపాటు.. నిద్రపోవడం, మేల్కోవడం లాంటి రోజువారీ కార్యకలాపాల కోసం ప్రత్యేక ఎలక్ట్రానిక్ పరికరాలను ఉపయోగించారు. తరచూ వివిధ రకాల టెస్టులు చేయించుకుంటూ లైఫ్‌ను ట్రాక్ చేసుకుంటూ వచ్చారు. ప్రధానంగా.. ఫోలేట్‌తో కూడిన బీకాంప్లెక్స్, మెగ్నీషియం, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లను రోజువారీగా వాడినట్లు మహమ్మద్ ఇనాయత్ తెలిపారు. ఆయా సప్లిమెంట్లు ఎందుకు వాడాల్సి వచ్చిందో కూడా వివరించారు. తనకు మిథైలేషన్ జన్యులోపం కారణంగా పోలేట్‌తో కూడిన బీకాంప్లెక్స్ వాడినట్లు చెప్పారు. వీటి వినియోగంతో మానసిక స్థితి మెరుగుపడి.. మెదడు ఆరోగ్యం పనిచేస్తుందన్నారు డాక్టర్ ఇనాయత్. అలాగే.. కండరాల నొప్పి.. నిద్రలేమికి విరుగుడుగా మెగ్నీషియం తీసుకున్నట్లు తెలిపారు. ఇక.. గుండెను ఆరోగ్యంగా ఉంచుకునేందుకు గాను ఒమేగా-3ని వినియోగించినట్లు తెలిపారు. మొత్తంగా.. ప్రత్యేక సప్లిమెంట్ల ద్వారా 17ఏళ్ల ఏజ్‌ను తగ్గించుకున్న లండన్ డాక్టర్ ఇనాయత్ నేచర్ ఏజింగ్ అధ్యయనం ఆసక్తి రేపుతోంది. ఇనాయత్ లండన్‌లోని లాంగ్వేజ్ క్లినిక్ వ్యవస్థాపకుడుగా.. అలాగే.. ప్రాథమిక సంరక్షణ వైద్యుడిగా.. సేవలందిస్తున్నారు.

## చేప గుడ్లు తింటున్నారా..?
## అయితే, మీ శరీరంలో జరిగేది ఇదే..!



నాన్ వెజ్ ప్రియులు చికెన్, మటన్‌తో పాటు చేపలు కూడా ఎక్కువగా తింటూ ఉంటారు. అలాగే, చేపలతో పాటు వాటి గుడ్లను చాలా మంది ఇష్టంగా తింటుంటారు. కానీ, చేప గుడ్లను తరచూ తినటం వల్ల శరీరంలో కలిగే మార్పులు, ఆరోగ్య ప్రయోజనాలేంటో ఎప్పుడైనా ఆలోచించారా..? పోషకాహార నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఈ చేప గుడ్లలో ప్రధానంగా మెగ్నీషియం, ఫాస్ఫరస్, విటమిన్ డి, కాల్షియం ఉంటాయి. చేప గుడ్లు తినే అలవాటు కూడా చాలామందిలో ఉంటుంది. ఈ గుడ్లలో పోషకాలు ఉంటాయి. పొటాషియం కలిగి ఉంటుంది. ఇది రక్తపోటును తగ్గిస్తుంది. అయితే లోబీపీతో బాధపడేవారు తీసుకోకూడదని నిపుణులు చెబుతున్నారు. అలాగే, గుండె ఆరోగ్యానికి కూడా చేప గుడ్లు ఎంతో ప్రయోజనకరం అంటున్నారు నిపుణులు. తరచూ చేప గుడ్లు తినటం వల్ల గుండె ప్రమాదాలు దరి చేరకుండా తప్పిస్తాయి. ఇందులో ఉండే ఒమేగా 3 ఫ్యాటీ ఆసిడ్స్ మెదడు పనితీరును మెరుగు చేస్తుంది. అంతేకాదు చేప గుడ్ల వల్ల కంటి ఆరోగ్యం కూడా బాగుంటుంది. ఇవి కొన్ని రకాల క్యాన్సర్లకు వ్యతిరేకంగా పోరాడుతాయి. చేప గుడ్లలోశరీరానికి అవసరమైన న్యూట్రిషన్లు, బి 12, డి, ఎ తదితర విటమిన్లు, మినరల్స్, ఒమేగా ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. మతిమరపు సమస్య ఉన్నవారు, అల్జీమర్స్ పేషెంట్లు కూడా క్రమం తప్పకుండా చేప గుడ్లను తినటం వల్ల మంచి ఫలితం ఉంటుంది. చేప గుడ్లలో లభించే విటమిన్ ఏ కంటి చూపు మెరుగుపరచడంలో సాయపడుతుంది. చేపలు, వాటి గుడ్లు తినటం వల్ల రక్తంలో హిమోగ్లోబిన్ శాతం పెరిగి రక్తం శుద్ధి చేస్తుంది. రక్తహీనతతో బాధపడే వారికి చేపగుడ్లు బెస్ట్ ఆప్షన్ అంటున్నారు నిపుణులు. రెగ్యులర్‌గా చేప గుడ్లు తింటే బీపీ సమస్య తగ్గుతుంది. చేప గుడ్లలో ఉండే విటమిన్ డి తో ఎముకలు, దంతాలను దృఢంగా మారతాయి. చేప గుడ్లు చర్మ ఆరోగ్యాన్ని సంరక్షిస్తాయి. వీటితో చర్మానికి కావాల్సిన పోషకాలు అందుతాయి. వృద్ధాప్యాన్ని దూరం చేస్తుంది. శరీరానికి అవసరమైన పాళ్లలో అయోడిన్ ఉంటుంది. హార్మోన్ బ్యాలెన్స్‌కి, జీర్ణక్రియకు ఇది ఉపయోగపడుతుంది. కండరాల ఎదుగుదలకు చేపగుడ్లు ఉపయోగపడతాయి. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది ఈ కూరగాయ బెస్ట్ ఇమ్యూనిటీ బూస్టర్.. తరచూ తింటే ఇలాంటి సమస్యలన్నీ తరచూ కలలో పాములు కనిపిస్తున్నాయా..? ఏం జరుగుతుందో తెలిస్తే.. తమషా కాదు..! సర్వ రోగాలకు దివ్యౌషధం ఈ ఆకు.. ప్రయోజనాలు తెలిస్తే.. మరో హనీమూన్ జంట మిస్సింగ్..13 రోజులైనా దొరకని ఆచూకీ.ఏం జరిగిందంటే ఆరోగ్య నిపుణులు, ఇతర అధ్యాయనాల ద్వారా అందిన సమాచారం మేరకు ఈ వివరాలు అందిస్తున్నాం.. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. ఏదైనా సందేహాలు,సమస్యలు ఉన్నా వైద్యులను సంప్రదించడమే మంచిదని గమనించగలరు.

## ఈ వస్తువులు అప్పుగా అయినా సరే.. ఉచితంగా అయినా సరే అస్సలు తీసుకోకూడదు..! ఎందుకో తెలుసా..?



వాస్తు శాస్త్రం ప్రకారం.. కొన్ని వస్తువులను ఉచితంగా లేదా అప్పుగా తీసుకుంటే ఇంట్లో నెగెటివ్ శక్తి నిండిపోతుంది. ఇది మనకు తెలియకుండానే డబ్బు సమస్యలు, అనారోగ్యం, కుటుంబ కలహాలు వంటివి తెస్తుందని నమ్మకం. ఈ ఆచారాలు చాలా కాలం నుంచి ఉన్నా వాటి వెనుక ఉన్న అర్థం తెలుసుకోవడం చాలా ముఖ్యం. శాస్త్రం ప్రకారం ఉప్పు శని గ్రహానికి గుర్తు. దాన్ని ఇతరుల నుంచి ఉచితంగా తీసుకుంటే శని దోషం వస్తుందని నమ్ముతారు. ఇది ఆర్థిక సమస్యలు, ఆరోగ్య సమస్యలు తెచ్చే అవకాశం ఉంది. అందుకే ఉప్పును ఎప్పుడూ ఉచితంగా తీసుకోకుండా కొనుగోలు చేయాలి. ఇతరులకూ ఉచితంగా ఇవ్వకుండా జాగ్రత్త పడాలి. కొంతమంది బంధువులు, స్నేహితులు డబ్బుల పర్సును బహుమతిగా ఇస్తారు. కానీ వాస్తు నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఇతరులు ఇచ్చిన పర్సును వాడటం వల్ల డబ్బు విషయంలో ఇబ్బందులు రావచ్చు. ముఖ్యంగా కుటుంబ సభ్యులు కాకుండా ఇతరులు ఇచ్చిన పర్సులను వాడటం వల్ల ఆదాయంలో స్థిరత్వం ఉండకపోవచ్చు. ఇతరులు ఉపయోగించిన హ్యాండ్ కర్చీఫ్ లు తిరిగి తీసుకోవడం మంచిది కాదు. వాస్తు నియమాల ప్రకారం ఇవి మన ఇంటికి, మనశ్శాంతికి చెడు చేస్తాయి. ఇలా చేయడం వల్ల కుటుంబ సభ్యుల మధ్య గొడవలు, అపార్థాలు ఏర్పడే అవకాశం ఉంది. ఎవరైనా వాడిన గడియారాన్ని తీసుకుని వాడటం వల్ల వారి కాలచక్రం కూడా మనపై ప్రభావం చూపుతుందని నమ్మకం. ముఖ్యంగా ఆ గడియారం వాడినవారు గతంలో ఇబ్బందుల్లో ఉంటే.. వాటి చెడు ప్రభావం మనకూ వస్తుందని వాస్తు చెబుతోంది. అందుకే ఉపయోగించిన గడియారాలను తీసుకోవడం మానుకోవాలి. ఇంట్లో వాడే అగ్గిపెట్టెలు, లైటర్లు వంటి వాటిని ఇతరుల నుంచి ఉచితంగా తీసుకోవడం వల్ల కుటుంబంలోని శాంతి దెబ్బతినే అవకాశం ఉంది. వాస్తు ప్రకారం దీని వల్ల మన ఇంట్లో గొడవలు, వాదనలు, భావోద్వేగ సమస్యలు పెరుగుతాయని చెబుతారు. ఇది రాహు గ్రహ దోషాన్ని కూడా ప్రభావితం చేస్తుందని నమ్మకం ఉంది.

# ‘భైరవం’ మూవీ రివ్యూ




**నటీనటులు: బెల్లంకొండ శ్రీనివాస్-నారా రోహిత్-మంచు మనోజ్-అదితి శంకర్- ఆనంది-దివ్య పిళ్లై-సంపత్ రాజ్-శరత్ లోహితశ్వ-వెన్నెల కిషోర్-రాజా రవీంద్ర-అజయ్ తదితరులు**
**సంగీతం: శ్రీ చరణ్ పాకాల**
**ఛాయాగ్రహణం: హరి కె. వేదాంతం**
**మాటలు: సత్యర్షి-తూమ్ వెంకట్ నిర్మాత: కేకే రాధామోహన్**

## స్క్రీన్ ప్లే-దర్శకత్వం:

విజయ్ కనకమేడల బెల్లంకొండ శ్రీనివాస్..నారా రోహిత్..మంచు మనోజ్.. .. ఈ ఈ ముగ్గురు యువ కథానాయకుల ఆసక్తికర కలయికలో తెరకెక్కిన చిత్రం.. భైరవం. కెరీర్లో గ్యాప్ వచ్చింది.. పైగా సరైన సక్సెస్ అందుకునీ చాలా కాలమైంది. ఈ స్థితిలో ఈ ముగ్గురూ కలిసి చేసిన ‘భైరవం’ ఆసక్తికర ప్రోమోలతో ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. ‘నాంది’ ఫేమ్ విజయ్ కనకమేడల రూపొందించిన ఈ చిత్రం ఈ రోజే థియేటర్లలోకి దిగింది. దీని విశేషాలేంటో చూద్దాం పదండి.

## కథ:

తూర్పు గోదావరి జిల్లాలో దేవీపురం అనే ఊర్లో వారాహి అమ్మవారి గుడికి సుదీర్ఘ చరిత్ర ఉంటుంది. ఎన్నో ఏళ్లుగా ఆ గుడి ధర్మకర్తగా ఉన్న పెద్దావిడ మనవడు గజపతి వర్మ (మంచు మనోజ్). అతడి అనుచరుడైన శీను ఒక అనాథ. గజపతి అంటే శీనుకు ప్రాణం. తనకోసం ఏమైనా చేస్తాడు. గజపతి, వరద (నారా రోహిత్) ప్రాణ స్నేహితులు. ఈ ముగ్గురు కలిసి మెలిసి సాగుతూ ఊరికి ఏ కష్టం రాకుండా చూసుకుంటూ ఉంటారు. ఐతే దేవాదాయ మంత్రి (శరత్ లోహితశ్వ) కన్ను ఆ గుడికి సంబంధించిన వెయ్యి కోట్ల విలువైన భూమి మీద పడుతుంది. ఒక సమస్యలో చిక్కుకున్న గజపతికి సాయం చేసే క్రమంలో అతడి ద్వారానే గుడి భూమిని సొంతం చేసుకోవాలని ప్లాన్ చేస్తాడు మంత్రి. దీని వల్ల గజపతి - వరద మధ్య గొడవ మొదలవుతుంది. ఆ గొడవ ఎక్కడిదాకా వెళ్ళింది... ఇందులో శీను పాత్ర ఏంటి.. చివరికి ఈ ముగ్గురి జీవితాలు ఎలాంటి మలుపు తిరిగాయి అన్నది మిగతా కథ.

## కథనం-విశ్లేషణ:

ఓటీటీల పుణ్యమా అని అన్ని భాషల సినిమాలనూ అందరూ చూసేస్తున్న నేపథ్యంలో ప్రస్తుతం రీమేక్స్ అన్నవి కత్తి మీద సాములా తయారయ్యాయి. ఒక సినిమా రీమేక్ అని తెలియగానే.. దాని విశేషాలన్నీ బయటికొచ్చేస్తున్నాయి. జనం ఒరిజినల్ చూసేస్తున్నారు. సామాజిక మాధ్యమాల్లో చర్చలు పెట్టేస్తున్నారు. దీంతో కథ పరంగా ఎగ్జైట్మెంట్ ఉండట్లేదు. ఫలితాలు తేడా కొట్టేస్తున్నాయి. అయినా రీమేక్స్ ఏమీ ఆగిపోవట్లేదు. ఐతే మాతృకను ఉన్నదున్నట్లు తీయకుండా.. మార్పులు చేర్పులతో కొత్త లుక్ తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు ఫిలిం మేకర్స్. ‘గబ్బర్ సింగ్’తో హరీష్ శంకర్ మొదలుపెట్టిన ఈ ట్రెండుని వేరే దర్శకులూ అందిపుచ్చుకుంటున్నారు. ‘నాంది’తో తెలుగు ప్రేక్షకులను ఆశ్చర్యపరిచిన విజయ్ కనకమేడల కూడా ‘గరుడన్’ రీమేక్ ‘భైరవం’తో అదే చేశాడు. మూల కథను అలాగే ఉంచి.. ట్రీట్మెంట్ అంతా మార్చేశాడు విజయ్. ఇమేజ్ ఉన్న హీరోలు తోడవడంతో వారికి తగ్గట్లు ఆయా పాత్రలకు హీరోయిజం జోడించడంతో పాటు యాక్షన్ ప్రధానంగా కథను నడిపించి దీన్నొక మాస్ మూవీలా మార్చాడు. మాతృకతో పోలిస్తే కథలో పట్టు కొంచెం తగ్గినట్లు అనిపించినా.. మాస్ ప్రేక్షకులకు నచ్చే అంశాలుండడంతో ఈ సినిమా ఆ వర్గం ప్రేక్షకులను బాగానే ఎంగేజ్ చేస్తుంది. తమిళంలో కమెడియన్ సూరి నటించిన సీరియస్ మూవీ.. గరుడన్. తన ఇమేజ్ కు తగ్గట్లే తన పాత్ర హీరోలా కాకుండా ఒక సహాయ పాత్రలా కనిపిస్తుంది. అతనే కాక మిగతా ముఖ్య పాత్రల్లో కూడా ఇమేజ్ లేని నటులే చేయడంతో ఫోకస్ అంతా కథ మీదే నడిచింది. ఐతే తెలుగులోకి వచ్చేసరికి శ్రీనివాస్ లాంటి మాస్ ఇమేజ్ ఉన్న నటుడు హీరో పాత్ర చేయడం.. మంచు మనోజ్,నారా రోహిత్ లు మరొక సమ ప్రాధాన్యత ఉన్న కీలక పాత్రలలో నటించడంతో వారి ఇమేజ్ లకు తగ్గట్లు.. తెలుగు ప్రేక్షకుల అభిరుచికి తగ్గట్లు ఈ సినిమాకు ‘మాస్’ టచ్ ఇచ్చాడు దర్శకుడు. ముగ్గురు హీరోలు ఉండటం తో ఈ కథకు భారీతనం తోడైంది. యాక్షన్ బ్లాక్స్ ఒక లెవెల్లో తీశారు. ప్రస్తుతం ‘డివైన్’ ఎలిమెంట్స్ తీసుకుని వాటికి భారీతనం జోడించడం ట్రెండు. ‘భైరవం’లో కూడా అదే చేశారు. ‘కాంతార’ను గుర్తు చేసేలా హీరో పాత్రకు ఒక ప్రత్యేక లక్షణాన్ని జోడించి.. రెండు కీలకమైన ఎపిసోడ్లలో అతడితో తాండవం చేయించడం మాస్ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. డబ్బు మీద ఆశ ఎలాంటి బంధాన్నయినా దెబ్బ తీస్తుందనే కాన్సెప్ట్ తో తెరకెక్కిన కథ ఇది. ఆ పాయింటుని ముఖ్య పాత్రల ద్వారా బలంగానే చెప్పారు. ‘గరుడన్’కు ఇచ్చిన మాస్ టచ్ బాగున్నా.. భారీతనం ఆకట్టుకున్నా.. మాతృకతో పోలిస్తే కథ పలుచనైపోవడం కొంత ప్రతికూలంగా మారింది. సినిమా అంతా అయ్యేసరికి యాక్షన్ ఘట్టాలు గుర్తుంటాయి.. కథ-పాత్రలు అంత బలమైన ముద్ర వేయవు. ఇందులో అసలు హీరోకు హీరోయిన్.. ఆమెతో లవ్ ట్రాక్ పెట్టాల్సిన అవసరమే కనిపించదు. కానీ బలవంతంగా ఒక ట్రాక్ ఇరికించడమే కాక.. శ్రీనివాస్ పక్కన అస్సలు సూట్ కాని అదితి శంకర్ ను పెట్టి.. సినిమాలో అస్సలు సింక్ కాని మాస్ పాటలకు ఇద్దరితో స్టెప్పులేయించారు. వెన్నెల కిషోర్ తో చేయించిన ప్రాస కామెడీ ఓకే అనిపిస్తుంది. వీటిని పక్కన పెడితే.. శ్రీనివాస్-నారా రోహిత్-మనోజ్ చేసిన మూడు ముఖ్య పాత్రలు.. వాటిలో ఆయా నటుల పెర్ఫామెన్స్ సినిమాను డ్రైవ్ చేశాయి. ‘గరుడన్’లో సన్నివేశాలు సహజంగా సాగితే.. ‘భైరవం’లో కొంచెం డ్రమటిగ్గా అనిపిస్తాయి. మన ప్రేక్షకుల అభిరుచి.. ముఖ్య పాత్రధారుల ఇమేజ్ ను దృష్టిలో ఉంచుకుని ప్రతిదీ భారీగా ఉండాలని చేసిన ప్రయత్నం వల్లే ఈ మార్పు కనిపిస్తుంది. తొలి గంటలో ‘భైరవం’ మామూలుగానే అనిపించినా.. ప్రి ఇంటర్వెల్ ఎపిసోడ్ నుంచి కథ మలుపు తిరుగుతుంది. మనోజ్ పాత్రలో కొత్త కోణం బయటికి రావడంతో కథ కూడా మలుపు తిరుగుతుంది. అక్కడి నుంచి దర్శకుడు రేసీ స్క్రీన్ ప్లేతో సినిమాను నడిపించాడు. ఇంటర్వెల్ ఎపిసోడ్ ఒక్కసారిగా ప్రేక్షకులను ఉలికిపాటుకు గురి చేస్తుంది. శ్రీనివాస్ పాత్రకు పూనకం వచ్చే సన్నివేశంతో మాస్ ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తుంది. ద్వితీయార్ధంలో కథ మరింత రక్తి కడుతుంది. మలుపులు ఆకట్టుకుంటాయి. చివరి అరగంటలో ఎమోషన్ బాగా పండింది. పతాక సన్నివేశాలను భారీగా తీర్చిదిద్దారు. ఇంటర్వెల్ ఎపిసోడ్లో ఉండే ఎమోషన్నే క్లైమాక్సులో కూడా వర్కవుట్ చేశాడు దర్శకుడు. కథనం కొంచెం ఎగుడు దిగుడుగా సాగినా.. ‘భైరవం’.. మాస్ ప్రేక్షకులను బాగానే ఎంగేజ్ చేస్తుంది.




## నటీనటులు:

బెల్లంకొండ శ్రీనివాస్.. నారా రోహిత్..మంచు మనోజ్.. .. ఈ ముగ్గురికీ ‘భైరవం’లో సమాన ప్రాధాన్యం ఉన్న పాత్రలే దక్కాయి. శ్రీనివాస్ క్యారెక్టర్, తన నటన మాస్ కు నచ్చేలా సాగాయి. తన బలమైన మాస్-యాక్షన్ సీన్లలో శ్రీనివాస్ ఇంపాక్ట్ చూపించాడు. ఇంటర్వెల్ ఎపిసోడ్లో పూనకంతో ఊగిపోయే సీన్లో.. అలాగే పతాక సన్నివేశాలో శ్రీనివాస్ బాగా చేశాడు. ఈ ఎపిసోడ్లలో పెర్ఫామెన్స్ స్టాండౌట్ గా నిలిచింది. నారా రోహిత్ తన మార్కు సటిల్ యాక్టింగ్ తో ఆకట్టుకున్నాడు. మిడిలేజ్డ్ క్యారెక్టర్ కు తగ్గ ఆహార్యంతో అతను కనిపించాడు. కెరీర్లో చాలా గ్యాప్ వచ్చినా రోహిత్ కాన్ఫిడెన్స్ ఏమి తగ్గలేదు. ఇలాంటి పెర్ఫామర్ ఎందుకు సినిమాలకు దూరంగా ఉన్నాడనిపిస్తుంది. నిజాయితీ పెద్దరికం ఉన్న పాత్రా తో రోహిత్ చాల పాజిటివ్ గా కనిపించారు . ఇక డిఫరెంట్ షేడ్స్ ఉన్న పాత్రలో మంచు మనోజ్ కూడా అదరగొట్టాడు. బేస్ వాయిస్ తో అతను చెప్పిన డైలాగ్స్ బాగానే పేలాయి. కొన్ని చోట్ల క్యారెక్టర్.. యాక్టింగ్ మరీ లౌడ్ అనిపించినా.. ఈ సినిమా పరిధిలో ఓకే. బెల్లంకొండకు జోడిగా నటించిన డైరెక్టర్ శంకర్ కూతురు అదితి తన పక్కనే కాక సినిమాలో ఏమాత్రం కుదరలేదు. తన స్క్రీన్ ప్రెజెన్స్, మేకప్ తేడా కొట్టాయి. తన ట్రాక్ కూడా మిస్ ఫైర్ అయింది. దివ్య పిళ్ళై.. ఆనంది తమ పాత్రల్లో బాగానే ఒదిగిపోయారు. జయసుధ.. సంపత్ రాజ్.. సహాయ పాత్రల్లో ఓకే అనిపించారు. విలన్ పాత్రల్లో శరత్ లోహితశ్వ.. అజయ్ బాగానే చేశారు.


## సాంకేతిక వర్గం:

‘భైరవం’లో సాంకేతిక విభాగాల పనితీరు ఓకే. శ్రీ చరణ్ పాకాల పాటలు సాధారణంగానే అనిపించినా.. నేపథ్య సంగీతంతో అదరగొట్టాడు. యాక్షన్, ఎమోషనల్ ఎపిసోడ్లలో మంచి ఊపుతో సాగింది ఆర్ఆర్. హరి వేదాంతం ఛాయాగ్రహణం ఆకట్టుకుంటుంది. విజువల్ గా సినిమా బాగుంది. నిర్మాణ విలువలకు ఢోకా లేదు. బాగా ఖర్చు పెట్టారు. తెరపై భారీతనం కనిపిస్తుంది. ముఖ్యంగా ఇంటర్వెల్.. క్లైమాక్స్ ఎపిసోడ్లను భారీగా తీశారు. దర్శకుడు విజయ్ కనకమేడల.. తమిళంలో కథా ప్రాధాన్యంతో నడిచే ‘గరుడన్’కు తెలుగులో మాస్-యాక్షన్ టచ్ ఇవ్వడానికి ప్రయత్నించాడు. ప్రస్తుత ట్రెండుకు తగ్గట్లు కొన్ని అంశాలను ఈ కథకు బాగానే అడాప్ట్ చేశాడు. యాక్షన్ ఎపిసోడ్లను బాగా తీసిన విజయ్.. కథనం మీద ఇంకొంచెం శ్రద్ధ పెట్టాల్సింది.

**చివరగా: భైరవం.. మాస్ కు కిక్కు**

**రేటింగ్ - 2.5/5**

# వీరమల్లు దూకుడు పెంచాల్సిందే..!




హరి హర వీరమల్లు సినిమా రిలీజ్ అవుతుందని ఫ్యాన్స్ లో కూడా పెద్దగా ఎగ్జైట్ మెంట్ కనిపించట్లేదు. వీరమల్లు సినిమా ప్రమోషన్స్ పై కూడా ఫ్యాన్స్ అసంతృప్తిగా ఉన్నారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హరి హర వీరమల్లు సినిమా ఎట్టకేలకు జూన్ 12న రిలీజ్ అవుతుంది. శ్రీ సూర్య మూవీస్ బ్యానర్ లో ఏ.ఎం రత్నం నిర్మించిన ఈ సినిమాను క్రిష్ జాగర్లమూడి మొదలు పెట్టగా మధ్యలో జ్యోతి కృష్ణ టేకోవర్ చేసి పూర్తి చేశాడు. వీరమల్లు పార్ట్ 1 జూన్ 12న రిలీజ్ కాబోతుంది. ఐతే రెగ్యులర్ గా పవర్ స్టార్ సినిమా మరో రెండు వారాల్లో రాబోతుంది అంటే ఒక రేంజ్ లో హడావిడి ఉండేది. కానీ వీరమల్లు విషయంలో అదేది కనిపించట్లేదు. టైటిల్ హరి హర వీరమల్లు సినిమా రిలీజ్ అవుతుందని ఫ్యాన్స్ లో కూడా పెద్దగా ఎగ్జైట్ మెంట్ కనిపించట్లేదు. వీరమల్లు సినిమా ప్రమోషన్స్ పై కూడా ఫ్యాన్స్ అసంతృప్తిగా ఉన్నారు. సినిమాను నాలుగేళ్లకు పైగా తీశారు. రిలీజ్ టైం లో ప్రమోషన్స్ కూడా సంతృప్తికరంగా లేవని అంటున్నారు. ఎంత పవర్ స్టార్ సినిమా అయినా కూడా ప్రమోషన్స్ కంపల్సరీ.. ఈమధ్య స్టార్ సినిమాలకు కూడా బీభత్సమైన ప్రమోషన్స్ చేస్తేనే ఆడియన్స్ కి రీచ్ అవుతుంది. ఈ ప్రమోషన్స్ లో ముఖ్యంగా ఆడియన్స్ లోకి సినిమాను తీసుకెళ్లేలా ప్లాన్ చేయాల్సి ఉంటుంది. పవన్ కళ్యాణ్ ఈ సినిమా ప్రమోషన్స్ కి ఇంటర్వ్యూస్ ఇస్తారా లేదా అన్నది క్లారిటీ లేదు. ప్రీ రిలీజ్ ఈవెంట్ కి వచ్చి సినిమా గురించి చెప్పే అవకాశం ఐతే ఉంది. ఇక మొత్తం బాధ్యత అంతా కూడా మిగతా కాస్ట్ మీద వేసుకోవాల్సిన అవసరం ఉంది. హరి హర వీరమల్లు సినిమాలో నిధి అగర్వాల్ హీరోయిన్ గా నటించింది. చిత్ర యూనిట్ ఆమెతో అయినా ఇంటర్వ్యూస్ ప్లాన్ చేయాలి. కమల్ హాసన్ బోల్డ్ స్టేట్మెంట్.. శివరాజ్ కుమార్పై విమర్శల వెల్లువ! పవన్ పూర్తి స్థాయి పాలిటిక్స్ లో బిజీ అవ్వడం వల్ల ఆయన నటించిన సినిమా ప్రమోషన్స్ లో పాల్గొనే టైం లేకుండా పోయింది. అసలే ముందునుంచి ఫ్యాన్స్ కి వీరమల్లు మీద అంతగా గురి లేదు రిలీజ్ రెండు వారాలే ఉన్నా ప్రమోషన్స్ కూడా పెద్దగా చేయట్లేదు అనుకుంటున్నారు. మరి వీరమల్లు యూనిట్ ఈ విషయంలో కాస్త ఫోకస్ చేసి ప్రమోషన్స్ మీద దృష్టి పెడితే బాగుంటుంది. ఐతే పవర్ స్టార్ సినిమా కాబట్టి ఓపెనింగ్స్ గురించి ఆందోళన చెందాల్సిన అవసరం ఉండదు. సో మొదటి ఆట టాక్ బాగుంది అంటే సినిమా హిట్ అయినట్టే లెక్క.

# ఆ టైమ్ లో బాలీవుడ్ ను వదిలేద్దామనుకున్నా



రీసెంట్ గా కీర్తి సురేష్ నటించిన బేబీ జాన్ సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చిన వామికా గబ్బి ఆ సినిమాతో మంచి గుర్తింపే దక్కించుకుంది. సుధీర్ బాబు హీరోగా పదేళ్ల కిందట వచ్చిన భలే మంచి రోజు సినిమాలో హీరోయిన్ గా నటించి తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన వామికా గబ్బి ఆ తర్వాత ఇక్కడ కనిపించలేదు. వామికా ఇండస్ట్రీలోకి వచ్చి దాదాపు 20 ఏళ్లవుతుంది. కెరీర్ స్టార్టింగ్ లో జూనియర్ ఆర్టిస్టుగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా సినిమాలు చేసిన వామికా ప్రస్తుతం బాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా వరుస సినిమాలు చేస్తూ కెరీర్ లో ముందుకెళుతోంది. రీసెంట్ గా కీర్తి సురేష్ నటించిన బేబీ జాన్ సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చిన వామికా గబ్బి ఆ సినిమాతో మంచి గుర్తింపే దక్కించుకుంది. వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనే వామికాకు ప్రస్తుతం ఆఫర్లు బాగానే వస్తున్నాయి. త్వరలోనే వామికా నుంచి వరుస సినిమాలు రానున్నాయి. భలే మంచి రోజు తర్వాత ప్రస్తుతం తెలుగులో అడివి శేష్ తో కలిసి జీ2 సినిమాలో నటిస్తోంది వామికా. కమల్ హాసన్ బోల్డ్ స్టేట్మెంట్.. శివరాజ్ కుమార్పై విమర్శల వెల్లువ! తెలుగు, తమిళ, పంజాబీ, హిందీ భాషల్లో సినిమాలు చేస్తున్న వామికా సినిమాలతో పాటూ వెబ్ సిరీస్‌ల్లో కూడా నటిస్తోంది. రీసెంట్ గా వామికా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ కొన్ని సంచలన వ్యాఖ్యలు చేసి వార్తల్లోకెక్కింది. ప్రస్తుతం పలు భాషల్లో బిజీగా ఉన్న వామికా 2019లో బాలీవుడ్ ను వదిలి వెళ్లిపోవాలని అనుకున్నట్టు కామెంట్ చేసి అందరినీ ఆశర్చపరిచింది. అయితే బాలీవుడ్ ను విడిచి వెళ్లాలనుకోవడానికి రీజన్ ను మాత్రం వామికా బయటపెట్టలేదు. దాంతో పాటూ తాను కేవలం లండన్ వెళ్లేందుకు మాత్రమే 83 అనే సినిమాలో చిన్న క్యారెక్టర్ లో నటించానని, ఆ ఎక్స్‌పీరియెన్స్ తనలో యాక్టింగ్ పట్ల ఇష్టాన్ని పెంచిందని వామికా వెల్లడించింది. కబీర్ ఖాన్ దర్శకత్వంలో తెరకెక్కిన 83 సినిమాలో వామికా అన్ను లాల్ పాత్రలో కనిపించింది.

# శ్రీలీల బౌన్స్ బ్యాక్ అవుతుందా..?



ఇక నెక్స్ట్ బాలీవుడ్ లో కూడా అక్కడ యువ హీరో కార్తీక్ ఆర్యన్ తో సినిమా చేస్తుంది అమ్మడు. ఆ సినిమా టీజర్ తోనే బీ టౌన్ ఆడియన్స్ కి దగ్గరైంది శ్రీలీల. ధమాకాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన శ్రీలీల ఆ సినిమాతోనే ఓవర్ నైట్ స్టార్ హీరోయిన్ గా మారింది. అప్పటి నుంచి స్టార్ ఛాన్స్ లతో అదరగొట్టేస్తున్న అమ్మడు ప్రతి సినిమాతో తనను అభిమానిస్తున్న ఆడియన్స్ ను సర్ ప్రైజ్ చేస్తూనే వస్తుంది. హీరోయిన్ గా నటించడం అందరు చేస్తారు కానీ హీరోలతో ఈక్వల్ గా డ్యాన్స్ చేసే కథానాయికలు చాలా తక్కువ మంది ఉన్నారు. వారిలో శ్రీలీల పేరు బాగా వినిపిస్తుంది. స్టార్ ఛాన్స్ లు వచ్చాయి కానీ వాటి ఫలితాల వల్ల శ్రీలీల కాస్త వెనకపడింది. గుంటూరు కారం తర్వాత పెద్దగా అవకాశాలు అందుకోని శ్రీలీల నెక్స్ట్ సినిమాల విషయంలో కాస్త జాగ్రత్త వహిస్తుంది. ప్రస్తుతం అమ్మడు మాస్ మహారాజ్ రవితేజతో మాస్ జాతర సినిమా చేస్తుంది. ఈ సినిమాతో మరోసారి ధమాకాని మించిన హిట్ అందుకోవాలని చూస్తుంది అమ్మడు. కమల్ హాసన్ బోల్డ్ స్టేట్మెంట్.. శివరాజ్ కుమార్పై విమర్శల వెల్లువ! ఇక నెక్స్ట్ బాలీవుడ్ లో కూడా అక్కడ యువ హీరో కార్తీక్ ఆర్యన్ తో సినిమా చేస్తుంది అమ్మడు. ఆ సినిమా టీజర్ తోనే బీ టౌన్ ఆడియన్స్ కి దగ్గరైంది శ్రీలీల. ఆషికి ఫ్రాంచైజీలో భాగంగా ఆషికి 3 గా వస్తున్న ఈ సినిమా మీద శ్రీలీల కూడా చాలా హొప్స్ పెట్టుకుంది. ఐతే ఈ సినిమాలతో శ్రీలీల తిరిగి బౌన్స్ బ్యాక్ అవ్వాలని చూస్తుంది. తన యాక్టింగ్ టాలెంట్ తో ఇప్పటికే మంచి గుర్తింపు తెచ్చుకున్న శ్రీలీల నెక్స్ట్ సినిమాలతో హిట్ ట్రాక్ ఎక్కాలని చూస్తుంది. తెలుగు, హిందీలోనే కాదు తమిళ్ లో కూడా శ్రీలీల శివ కార్తికేయన్ తో పరాశక్తి సినిమాలో నటిస్తుంది. ఆ సినిమా మీద కూడా ఆడియన్స్ లో మంచి బజ్ ఉంది. తప్పకుండా రాబోతున్న ఈ సినిమాలు శ్రీలీలకు మంచి క్రేజ్ తెచ్చేలా ఉన్నాయి. టాలీవుడ్ డాన్సింగ్ క్వీన్ గా శ్రీలీల ఇప్పటికే టాప్ లీగ్ లో ఉండగా ఇక నెక్స్ట్ సినిమాలు కూడా ఆమె కి హిట్ ఇచ్చి ఎంకరేజ్ చేస్తే తప్పకుండా మళ్లీ శ్రీలీల తిరిగి ఫాంలోకి వచ్చే అవకాశం ఉంటుంది. ఒకటి రెండు ఫ్లాపులు పడితే వెనక్కి తగ్గే టైపు తను కాదని ఇప్పటికే ప్రూవ్ చేసిన శ్రీలీల రాబోతున్న సినిమాలకు ఆమెకు అంత మంచిగా కలిసి రావాలని ఆమె ఫ్యాన్స్ ఆశిస్తున్నారు.

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com